
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
గురువారం
30 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :

# నిబంధనలు బేఖాతర్..

# రాత్రివేళల్లో యథేచ్ఛగా విక్రయాలు

- కృష్ణుడు చేతిలో చింతకాని మండల మద్యం సిండికేట్ వ్యవస్థ
- మద్యం లాగానే ఎక్సైజ్ శాఖ అధికారులను విత్తం తో కొనుగోలు"
- "మౌనం కాదు- ముడుపుల ముసుగేనా?" ఎక్సైజ్ శాఖపై మండిపడుతున్న ప్రజలు

## చింతకానిలో మద్యం సిండికేట్ ఆగడాలు



**చింతకాని , ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
చింతకాని వైన్స్ షాపుల సిండికేట్స్ అక్రమాలు రోజురోజుకీ బహిరంగంగా పెరుగుతున్నా? బాధ్యత వహించాల్సిన ఎక్సైజ్ శాఖ మాత్రం అనుమానాస్పదంగా మౌనం వహిస్తోంది. నిబంధనలు తుంచిపారేస్తూ జరుగుతున్న దందాను చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారుల తీరు ప్రజల్లో తీవ్ర అనుమానాలకు దారితీసింది. ఈ దందా వెనుక " కృష్ణుడు" పేరే ఎక్కువగా వినిపిస్తోంది. స్థానికంగా వైన్స్ వ్యాపారాన్ని పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకోని ప్రవేట్ సైన్యం ను ఏర్పాటు చేసుకొని వారి ద్వారా అక్రమాలకు పాలుపడుతున్నాడు విమర్శలు వస్తున్నాయి." మద్యం బాటిల్‌లా? ?" ఎక్సైజ్ శాఖ అధికారు లను కొనుగోలు చేస్తున్నాడు అనే తీవ్ర వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. గరిష్ట రిటైల్ ధర దాటి ధరల దోపిడి, రాత్రి వేళల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు, ఫిర్యాదులపై నిర్లక్ష్యం? ఇన్ని జరుగుతున్నా చర్యలు లేకపోవడం వెనుక భారీ ముడుపుల వ్యవహారం నడుస్తోందా? అన్న ప్రశ్నలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి.
"ఇదిమౌనంకాదు? అవినీతి కప్పిపుచ్చే ముసుగే" అంటూ ప్రజలు బహిరంగంగా మండి పడుతున్నారు.

**"ధరల దోపిడి - అధికారుల నిర్లక్ష్యం?":**
గరిష్ట రిటైల్ ధర కంటే ఎక్కువ ధరలకు బహిరంగంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా, ఎలాంటి తనిఖీలు లేకపోవడం, చర్యలు తీసుకోక పోవడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. రాత్రి వేళల్లో కూడా నిబంధనలను అతిక్రమిస్తూ అమ్మకాలు కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**"ఫిర్యాదు చేస్తే ఫలితం శూన్యం":**
ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినా? అధికారులు స్పందించకపోవడం, కొన్నిసార్లు "మీరు ఎక్కువ ధరకు కొనకండి" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఇది అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పశుసంపద సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత:కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 29,జనంసాక్షి:**
నేరుగా ఆదాయాన్ని సృష్టించే పశుసంపదను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ పేర్కొన్నారు. వరల్డ్ వెటర్నరీ డే సందర్భంగా బుధవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల ద్వారా మనుషుల అవసరాలు తీరడంతో పాటు పర్యావరణ సమతుల్యం కూడా కాపాడవచ్చని అన్నారు. సమాజ అభివృద్ధిలో పశుసంపద కీలక పాత్ర పోషిస్తుందని, తెలంగాణలో మాంసాహారం వినియోగం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో లైవ్ స్టాక్ నాణ్యతను మెరుగుపరచడం అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో పశుసంతతికి అనుగుణంగా సదు పాయాలు పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.మే రెండవ వారంలో జిల్లాలో పెంపుడు కుక్కల దత్తత కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించిన కలెక్టర్, పశు వుల ఆసుపత్రులు మరియు సబ్ సెంటర్లలో మౌలిక వసతులు మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అవసరమైన చోట టాయిలెట్లు నిర్మించనున్నట్లు తెలిపారు.జిల్లాలో సుమారు 35 వేలకుపైగా కుక్కల జనాభా ఉండగా, ప్రస్తుతం ఒక్కటే ఏబీసీ కేంద్రం ఉందని, ప్రతి మున్సిపాలిటీలో అదనపు ఏబీసీ కేంద్రాల ఏర్పాటుకు స్థలాలు గుర్తించాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి పశుసంవర్ధక శాఖ అధికారులు సహకరించాలని సూచించారు.అదేవిధంగా పశువైద్యశాలల్లో ల్యాబ్‌లు, టాయిలెట్లు మరియు ఇతర సదుపాయాల కోసం అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్‌ను ఆదేశించారు. పశు వుల బీమా పై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, విశ్రాంత డివిఏహెచ్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సహాయ సంచాలకులు, డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పశు సంవర్ధక శాఖ సిబ్బందికి కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు.








# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లాలోని ప్రతి నివాస ప్రాంతంలో ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు.ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీఓలు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ మంచినీటి సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు.ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు.రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు.ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు.బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు.అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగు నీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని, తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని తెలిపారు.ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో జడ్పి సిఈఓ శిరీష, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు, డీపీఓ యాదగిరి, అడిషనల్ డీఆర్డీఓ ఆయా మండలాల ఎంపీడీఓలు, ఏఈఈలు, ఎపిఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలు ఆకస్మిక తనిఖీ చేసిన మండల న్యాయ సేవ అధికారి సంస్థ చైర్ పర్సన్

**దేవరకొండ ఏప్రిల్ 29,జనంసాక్షి:**
దేవరకొండ ఉప కారాగారాన్ని సీనియర్ సివిల్ జడ్జి , మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కే అనిత బుధవారం ఆకస్మికంగా సందర్శించి ఖైదీలతో మాట్లాడారు.సబ్ జైలు లోని ఆహార పదార్థాలు, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జైలులో ఉన్న వారు ఉచిత న్యాయ సేవా కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. జైలులోని స్థితిగతులను ఖైదీలకు ఎలాంటి వసతులు కల్పించారని జైలు పర్యవేక్షణ అధికారి హర్ష వర్ధన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో వారి వెంట వారి వెంట సీనియర్ అడ్వకేట్ మొహమ్మద్ షాకత్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు బేఖాతర్.. రాత్రివేళల్లో యథేచ్ఛగా విక్రయాలు

**తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ ను కలవనున్న పిర్యాదు దారులు:**

మండల స్థాయిలో మద్యం అక్రమాలపై అధిక దరల పై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు స్పందించకపోవడంతో బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చర్యలు లేకపోవడంతో వారు చివరకు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను ఆశ్రయించేందుకు నిర్ణయించుకున్నారు. స్థానికంగా న్యాయం దక్కకపోవడంతో ప్రజలు ఉన్నతాధికారులను నేరుగా కలిసి తమ గోడును వినిపిస్తూ, "పైస్థాయికి వెళ్లడమే మార్గం" అని స్పష్టం చేస్తున్నారు.

**"ముడుపుల మాయలో వ్యవస్థ?"**

కొంతమంది వైన్స్ షాపుల యజమానులు అధికారులకు నెలనెలా ముడుపులు చెల్లిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అక్రమాలపై కళ్లుమూసుకుని చూస్తున్నారనే అభిప్రాయం బలపడుతోంది.

**ప్రజల డిమాండ్లు:**

**వెంటనే ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలి**

**అక్రమాలకు పాల్పడుతున్న షాపులపై లైసెన్సులు రద్దు చేయాలి**

**సంబంధిత అధికారుల ఆస్తులపై విచారణ జరపాలి**

**ఉన్నత అధికారులు జోక్యం చేసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**"ఎంతకాలం ఈ మౌనం?"**

ప్రజల ఆరోగ్యం, హక్కులను కాపాడాల్సిన శాఖే ఇలాగే మౌనం వహిస్తే? ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ప్రభుత్వం స్పందించి,అవినీతి ఆరోపణలపై నిజానిజాలు వెలికి తీయాల్సిన అవసరం అత్యవసరం ఉంది ప్రజలు కోరుతున్నారు.



## చలివేంద్రం ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్

**తిరుమలాయపాలెం, (జనంసాక్షి) :**

మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో చలివేంద్రాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వోలు లూథర్ విల్సన్, గ్రామ సర్పంచ్ నల్లమల్ల కీర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండాకాలంలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తీవ్రమైన ఎండల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భూక్య సురేష్, గ్రామ పెద్దలు, మదనపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, ఉప సర్పంచ్ పాలకుర్తి వీరస్వామి, వార్డు సభ్యులు దేవరకొండ నాగేశ్వరావు, గోవింద నాగమణి, బెల్లం శ్రీధర్, గద్దల సుధాకర్, అర్తిమల లక్ష్మీనారాయణ, కుమ్మరకుంట్ల నాగరాజు, గుంటేటి వెంకటేశ్వర్లు, గుండుమల్ల మోహన్ రావు, గోవింద వెంకటేశ్వర్లు, గోవింద వీరభద్రం, గోవింద వెంకన్న, గుండమ్మల నరేష్, పుచ్చకాయల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతి జరుగకుండా చర్యలు తీసుకోవాలి

**మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవినీతి జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు, బుధవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ సంబంధిత ఐకెపి కేంద్రాల్లో నిర్వాహకులు. సంబంధిత అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు ముఖ్యంగా తూకాల్లో మోసం చేస్తున్నారని అన్నారు ఇటీవల తిరుమలగిరి మార్కెట్లో రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం కొని ఐకెపి కేంద్రాల్లో విక్రయిస్తున్న విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లిందని అన్నారు, నిర్వాహకులు అధికారులు మిల్లర్ తో కుమ్మక్కై తుకాల్లో ధాన్యం సరిగా లేదని సాకుతో తరుగు పేరుతో తూకం తక్కువ వేస్తున్నారని అన్నారు. లారి లోడింగ్ చేస్తున్న సందర్భంగా లారీలో వేసిన ధాన్యం బస్తాలను ఎక్కువగా ట్రక్ షీట్ లో నమోదు చేసిరైతులను మోసం చేస్తున్నారని ఇట్టి మోసాలల్లో మండల స్థాయి నుండి మొదలు కొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములుగా ఉన్నారని అన్నారు జిల్లా కలెక్టర్ గారు స్పందించి అన్ని కేంద్రాల్లో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి రైతాంగాన్ని కాపాడాలని కోరారు,ఈ సమావేశం లో మండల నాయకులు గోపగాని రమేష్. ఉప్పల నాగమల్లు.. నల్లబెల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## 100% ఉత్తీర్ణత సాధించిన శ్రీ విద్యా భారతి పాఠశాల



తుంగతుర్తి ఏప్రిల్ 29 (జనం సాక్షి)

మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ పి, మల్లయ్య తెలిపారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన అంబటి అశ్విని 514 మార్కులు సాధించిందని తెలిపారు, ఈ పరీక్షలలో తమ పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు, మేరకు ఆయన విద్యార్థులను అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్లకు జియోట్యాగింగ్ జాప్యం లబ్ధిదారులకు నిధుల ఆలస్యం

**నిర్లక్ష్య అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**

**భువనగిరి, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**

భువనగిరి మున్సిపల్ పట్టణంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జియోట్యాగింగ్ ప్రక్రియలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా లబ్ధిదారులకు కేంద్ర నిధుల విడుదల ఆలస్యమవుతోందని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ ఆరోపించారు. ఈ మేరకు బుధవారం జిల్లా పథక సంచాలకులు, హౌసింగ్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు స్వంత ఇల్లు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద భువనగిరిలో మొత్తం 521 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వారిలో పలు కేటగిరీల కింద మంజూరైన ఇళ్లలో 99 ఇళ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. ప్రతి లబ్ధిదారునికి రాష్ట్ర ప్రభుత్వం విడతల వారీగా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదన్నారు.అయితే కేంద్ర నిధులు విడుదల కావడానికి అవసరమైన ఖఓంజ(జ) 2.0 జియోట్యాగింగ్ ప్రక్రియను అధికారులు సమయానికి పూర్తి చేయకపోవడంతో, మూడో విడత నిధుల విడుదలలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోందని తెలిపారు. స్లాబ్ దశకు చేరుకున్న ఇళ్ల యజమానులు నిధులు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అపఖ్యాతి కలుగుతోందని పేర్కొన్న ఆయన, భువనగిరి పట్టణంలోని అన్ని వార్డుల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లకు వెంటనే జియోట్యాగింగ్ పూర్తి చేసి కేంద్ర నిధులు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, 8వ వార్డు కౌన్సిలర్ తాహరా మజార్ (బబ్లూ), కుతాడి సురేష్, ఇటికల దేవేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



పదవ తరగతి విద్యార్థులకు

శుభాకాంక్షలు

హాలియా మున్సిపల్ చైర్మన్

చింతల చంద్రారెడ్డి



**హాలియా జనం సాక్షి ఏప్రిల్ 29**

పదవ తరగతి విద్యార్థులకు హ లియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్ర రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూపాస్ అయిన విద్యార్థులకు:మీ కష్టానికి, పట్టుదలకు వచ్చిన ఈ విజయం మీకు గర్వకారణం. దీన్ని ఒక ఆరంభంగా తీసుకుని, ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగండి. మీ తల్లిదండ్రులు, గురువులకు మరింత పేరు తీసుకురాగలరని నమ్ముతున్నాను. మీ భవిష్యత్తు మరింత రాణించాలని ఆశిస్తున్నాను.ఫెయిల్ అయిన విద్యార్థులకు:ఒక్క ఫలితం మీ జీవితాన్ని నిర్ణయించదు. ఇది చిన్న ఆటంకం మాత్రమే, అంతిమం కాదు. మరింత బలంగా తిరిగి లేచి, ప్రయత్నించి విజయాన్ని సాధించండి. నమ్మకం కోల్పోకండి, ధైర్యంగా ముందుకు సాగండి. జీవితంలో విజయ మార్గాలు అనేకం. తల్లిదండ్రులకు వినమ్ర విన్నపం:పిల్లలు ఫెయిల్ అయితే వారిపై ఒత్తిడి చేయకండి, మందలించకండి. ప్రేమతో అండగా నిలబడండి. వారి మనసును అర్థం చేసుకుని, ప్రోత్సహించండి.

## ఎస్.ఎస్.సి లో 100 శాతం ప్రథమ శ్రేణితో ఉత్తమ ఫలితాలు సాధించిన శ్రీ రామకృష్ణ విద్యాలయం

**ఆలేరు ఏప్రిల్ 29 జనంసాక్షి**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు 100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానాచార్య బండిరాజుల శంకర్ తెలిపారు. పాఠశాల నుండి 37 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందరూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. 556 మార్కులతో లోచారపు సంజన మొదటి స్థానంలో, 554 మార్కులతో చింతకింది సాయిలహరి రెండో స్థానంలో అలాగే 546 మార్కులతో ముస్కె బాలశ్రీదేవి మూడో స్థానంలో నిలిచి 15 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారని, 12 మంది విద్యార్థులు 450 మార్కులకు పైగా, 5 గురు 400 పైగా సాధించారని చెప్పారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రధానాచార్య బండిరాజుల శంకర్ మరియు ఆచార్యులు అభినందించారు.





## ఖబర్దార్.. ఒంటెద్దు నరసింహారెడ్డి.!

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి

**మునగాల, ఏప్రిల్ 29(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డిపై మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి నిప్పులు చెరిగారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గాల అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక రాష్ట్ర మంత్రిపై అనుచిత వాక్యాలు చేయటం సిగ్గుచేటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీనివాస్, బిట్టు వెంకటేశ్వర్లు, బిట్టు లింగయ్య, కోట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలలో నాగార్జున విద్యార్థుల ప్రభంజనం





**నూతనకల్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో విజయకేతనం ఎగరవేసి నియోజకవర్గ స్థాయి ర్యాంకులు సాధించి మార్కుల ప్రభంజనం సృష్టించారు నోముల శ్రీనిత 573, రంగు మహాలక్ష్మి 568 మార్కులు సాధించి టాపర్లుగా నిలువగా మరో 22 మంది విద్యార్థులు 500 పై చిలుకు మార్కులను సాధించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు కాగా ఇంతటి విజయాన్ని అందించిన విద్యార్థిని విద్యార్థులకు సహకరించిన ఉపాధ్యాయు ఉపాధ్యాయులు పాఠశాల కరస్పాం డెంట్ మారగాని వెంకట్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్ మొగుళ్ల వెంకటనారాయణ బిక్కి రామన్న మొహమ్మద్ మతిన్ నల్లగొండ వెంకట్,మొగుళ్ళ మధుసూదన్ సౌమ్య ప్రియాంక రాజేశ్వరి నవ్య,హేమలత సునీత,యాస్మిన్స్వప్న,పావనివిద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పది ఫలితాల్లో సాహితి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్యాపేట(జనంసాక్షి):** బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో జిల్లా కేంద్రంలోని సాహితి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ స్కూల్ కరస్పాండెంట్ తీగల ఉపేందర్ రావు తెలిపారు.ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి మాట్లాడారు. బి.తాస్వి 586, బి.హరీష్ 586, ఎల్.లోకిత్ సాయితేజ్ 575, బి.యశ్విత 575, పి.హర్షిని రావు 573, ఎం.అఖిల్ 572, టి.ఆది 570 మార్కులను సాధించినట్లు తెలిపారు.30 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణతను సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతిలో సత్తా చాటిన పినాకిల్ స్కూల్ విద్యార్థులు



**నేరేడుచర్ల( జనంసాక్షి)** తెలంగాణలో విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పినాకిల్ పాఠశాల మణిదీపాలు విజయ దుందుభి మోగించారు. నందమూరి తులసి 584/600, కట్టమూరి అక్షిత 575/600, రేఖ సంజన 569/600, నాగులవంచ దీక్షిత 564/600 సాధించారు. 58 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 33 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థ అధినేత మదార్ సార్ మాట్లాడుతూ... మా పాఠశాలలో నిరంతరం పఠనం,లేఖనం ఉంటాయి.తెల్ల కాగితాలకు అనంత శక్తి నిచ్చే సృజనాత్మకత కలిగిన విద్యను అందిస్తామని అన్నారు. పది సంవత్సరాలుగా కలను మెలకువ లోనే కంటూ అక్షరాల్లో వెలిగిస్తూ వివిధ రంగాల్లో సామాజిక, కళా వెలుగు తారలై నిలుస్తున్నారు. సామాజిక ఆదర్శాలు, విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా ఈ ఫలితాలను సాధిస్తున్నామని అన్నారు. పినాకిల్ అక్షర వ్యవసాయంలో తగిన తోడ్పాటును అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ... మిత్రులు, శ్రేయోభిలాషులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యుల ఆశీస్సులతో.. మంచి ఫలితాలు సాధించిన వెలుగు వజ్రాల మేరు పర్వతం పినాకిల్ ఆణిముత్యాలు నందమూరి తులసి, కట్టమూరి అక్షిత, రేఖ సంజన, నాగులవంచ దీక్షిత లతోపాటు పదవ తరగతి ఫలితాలలో విజయం సాధించిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో విజ్ఞాన్ హైస్కూల్ విజృంభణ

### జిల్లాలో ద్వితీయ స్థానం సాధించిన సాయి మాధవ్.. విద్యార్థుల ఘన ప్రతిభ



**భువనగిరి, ఏప్రిల్ 29 (జనంసాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటారు. పాఠశాల చైర్మన్ పగిడాల జలందర్ రెడ్డి మాట్లాడుతూ, 2010లో స్థాపించబడిన ఈ విద్యాసంస్థ ప్రారంభం నుంచి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరుస్తోందన్నారు.ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్. సాయి మాధవ్ 600 మార్కులకు 581 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానం దక్కించుకోవడం గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్, 30వ వార్డు కౌన్సిలర్ లయిక్ అహ్మద్ శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.పాఠశాలలో మొత్తం 69 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 43 మంది 500కు పైగా మార్కులు, 26 మంది 400కు పైగా మార్కులు సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా అద్భుత ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు అపర్ణ, స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రైతు ముంగింట్లో శాస్త్రవేత్తలు

**నేరేడుచర్ల( జనంసాక్షి)** సేంద్రీయ వ్యవసాయంపై రైతులు దృష్టి సాధించాలని వ్యవసాయ సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ సుకుమార్,డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, తెలంగాణ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామ రైతు వేదికలో ప్రభుత్వం చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు పంట పొలాల్లో మోతాదుకు మించి రసాయన ఎరువులను, యూరియాను మితి మీరిన వాడకం వల్లనే నేల సారం తగ్గిపోతుందన్నారు.రైతులు రసాయనక మందులు వాడడం తగ్గించి సేంద్రియ వ్యవసాయం చేసేలా ఆలోచించాలన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని చేపట్టాలన్నారు.అనంతరం రసాయన మందుల పిచికారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నూతన వరి వంగడాలు,సేంద్రియ వ్యవసాయం,పంట మార్పిడి పై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి షేక్ జావేద్, ఏ ఈ ఓ సంధ్య,కల్లూరు ఉప సర్పంచ్, కల్లూరు క్లస్టర్ కి సంబంధించిన వివిధ గ్రామాల అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



### రాయరావుపేట గ్రామ విద్యార్థులకు అండగా ఉంటా సర్పంచ్ బొర్ర రమేష్

**బీబీనగర్ (జనంసాక్షి ):** విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉంటానని సర్పంచ్ బొర్ర రమేష్ అన్నారు. మండలంలోని రాయరావుపేట గ్రామంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన మహమ్మద్ ఖైరుమా మండల టాపర్ గా నిలవడంతో ఆమెకు 5 వేల నగదు, వరిగంటి ప్రవళిక కు 5000 నగదు బహుమతిని అందజేసి సన్మానించారు. మండల స్థాయిలో మూడో స్థానంలో నిలిచి, పాఠశాలలో రెండవ స్థానంలో నిలిచిన రంగోల్ల హర్షిత 2500 నగదు బహుమతి, మూడవ స్థానంలో ఉన్న బి. వరలక్ష్మి, నాలుగు స్థానంలో ఉన్న వెనీలను నగదు బహుమతితో పాటు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారికి సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యర్కల శివ నాగరాజు గౌడ్, వార్డు సభ్యులు పాండాల వేదన హరిబాబు, బుర్ర సత్యలక్ష్మి వెంకటేష్, కంచి మేకల వెంకట్ కుమార్, తిప్పర బోయిన జంగమ్మ జంగయ్య, చినాల రాజు, ఎర్రంపల్లి ప్రకాష్, రొంపి ఆనంద్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగోల్ల సత్యనారాయణ, నాయకులు యర్కల సుదర్శన్, మహమ్మద్ షరీఫ్, రంగోల్ల నగేష్, వరిగంటి సత్యనారాయణ, డాక్టర్ కృష్ణ, బాల్ శెట్టి, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నాయకులారా..

## ఖబర్దార్!

**మునగాల, ఏప్రిల్ 29(జనంసాక్షి):** వచ్చే ఎన్నికల్లో హుజూర్నగర్ నియోజకవర్గంలో డిపాజిట్లు కూడా దక్కవని, డిప్రెషన్లో బిఆర్ఎస్ నాయకులు ఉత్తంకుమార్ రెడ్డి పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోపోతే బిఆర్ఎస్ నాయకులకు కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లేపల్లి గోపి బుధవారం పత్రికాముఖంగా హెచ్చరించారు. భవిష్యత్ లో బిఆర్ఎస్ నాయకులు ఎవరు పోటీ చేసినా గాని రాజకీయ సమాధి ఖాయం అని, వేల కోట్ల రూపాయల నిధులు కోదాడ హుజూర్నగర్ నియోజక వర్గానికి తీసుకు వచ్చి అభివృద్ధి చేస్తుంటే ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అనే భయంలో అలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి




చేస్తే బీహార్ నుంచి వలస వచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీహార్ కి పరిమితం కావాల్సి వస్తుందని ఆయన ఎద్దేవా చేసారు.

## ఎస్ఎస్సి ఫలితాల్లో గౌతమి హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

### మండలంలో ప్రైవేట్ పాఠశాలల్లో ప్రథమ స్థానం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (జనం సాక్షి): పట్టణ కేంద్రంలోని గౌతమి హై స్కూల్ విద్యార్థులు 2026 ఎస్ఎస్సి ఫలితాల్లో మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు. సిరిమల్లె జశ్వంత్ కుమార్ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించగా, రావుల చరణి 578 మార్కులు, బండారు పూజిత 574 మార్కులు, దెంకల లక్ష్మీ ప్రసన్న 566 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల సహకారమే ఈ విజయానికి కారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## గాంధీజీ విద్యా సంస్థల ప్రభంజనం

### మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులు

చండూరు, ఏప్రిల్ 29 (జనంసాక్షి) విద్యా రంగాన చండూరు మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యా సంస్థలు మరోసారి తమ ఆధిపత్యాన్ని చాటుకున్నాయి. తాజాగా వెలువడిన విద్యా ఫలితాల్లో చండూరు మండలంలోనే అత్యుత్తమ ఫలితాలను సాధించి, మండల ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల యాజమాన్యం ప్రకటించింది. నల్గొండ జిల్లా చండూరు పరిసర ప్రాంత విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అభ్యసిస్తున్నారని ఈ ఫలితాలు నిరూపించాయి. విద్యార్థుల కఠోర శ్రమకు, ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణకు ఈ విజయం నిదర్శనమని స్థానికులు కొనియాడుతున్నారు.ఈ విద్యా సంవత్సరంలో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించి పాఠశాల కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన 'టాప్ ర్యాంకర్లు' వీరే:కె. దీక్షిత్ (లక్కినేనిగూడెం): 600కు 588 మార్కులు ఎస్. అక్షర (చండూరు): 600కు 580 మార్కులు,కె. దివ్య (యడవల్లి): 600కు 579 మార్కులు టి. జయశ్రీ (చండూరు): 600కు 575 మార్కులు,ఎ. శిరీష (జోగిగూడెం): 600కు 573 మార్కులు బి. ఐశ్వర్య (చండూరు): 600కు 572 మార్కులు, ఎన్. కుమారస్వామి (కల్వకుంట): 600కు 571 మార్కులు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.."మండల స్థాయిలోనే మొదటి స్థానాన్ని సాధించడం మాకు ఎంతో గర్వకారణం. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే మా లక్ష్యం. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు మా ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక అభినందనలు," అని తెలిపారు.స్థానిక ప్రజలు మరియు మేధావులు గాంధీజీ విద్యా సంస్థల కృషిని అభినందిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




## ఆదిరెడ్డి ప్రజల హృదయాలలో చిరకాలం నిలిచిఉంటారు

### మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు


మునగాల, ఏప్రిల్ 29(జనంసాక్షి): మానవాళి మనుగడ ఉన్నంత వరకు ఆదిరెడ్డి ప్రజల హృదయాలలో చిరకాలం నిలిచిఉంటారని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. కామ్రేడ్ ముదిరెడ్డి ఆదిరెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా బుధవారం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడారు. ఆదిరెడ్డి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరుల వారసుడిగా మునగాల పరగణాలో దళితులకు పేదలకు భూములు పంచి ప్రజా ఉద్యమంలో రైతాంగం వ్యవసాయ కార్మికులు ప్రజల కోసం పనిచేసిన మహనీయుడని, ఎర్రజెండా నాయకత్వాన ప్రజల కోసం పనిచేస్తున్న ఆదిరెడ్డిని కిరాతకంగా దారికాసి హత్య చేశారన్నారు. అరాచక శక్తులను కిరాయి అంతకులను ఎదిరించి మునగాల పరిగణ ప్రజలు... ముఖ్యంగా నర్సింహులగూడెం గ్రామ ప్రజలు ఆదిరెడ్డి ఆశయాన్ని ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా



కమిటీ సభ్యులు జూలకంటివిజయలక్ష్మి, సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య ఉప సర్పంచ్ సీతారాములు, మండల కమిటీ సభ్యులు జూలకంటి కొండారెడ్డి, సోమపంగు నర్సయ్య, శాఖ కార్యదర్శులు వెంకటరెడ్డి, శేఖర్, స్వరూప, రమేష్, కాస్మళ్ళ పర్వీన్, రాములమ్మ, గణేష్, ఆదిరెడ్డి సతీమణి చంద్రకళ, పి. అబ్రహం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మదర్ తెరిసా ప్రభంజనం

రామన్నపేట, ఏప్రిల్ 29 (జనంసాక్షి): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రామన్నపేట పట్టణానికి చెందిన మదర్ తెరిసా హై స్కూల్ విద్యార్థులు సంచలన ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన 21 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 100% ఉత్తీర్ణత సాధించారు. ఎన్. ప్రసన్న 576, పి. విష్ణువర్ధన్ 569, మదిహ తబస్సుమ్ 554, పి. సాత్విక్ కుమార్ 551, కే. దీపక్ 539 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మార్టిన్ స్వీట్స్ తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరు శాతం ఫలితాలతో తమ పాఠశాల విద్యార్థులు ఎల్లప్పుడు ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. ఎన్. ప్రసన్న 576/600,పి. విష్ణువర్ధన్ 569/600,మదిహ తబస్సుమ్ 554/ 600



### సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకున్న జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు

## అనాథ ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ల పంపిణీ

మోటకొండూరు,ఏప్రిల్ 29(జనంసాక్షి):- సామాజిక బాధ్యత గల జర్నలిస్టుగా, సేవా దృక్పథం గల ఫౌండర్ గా తనదైన ముద్ర వేస్తున్న గుర్రాల నాగరాజు తన పుట్టినరోజును పురస్కరించుకుని మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం భువనగిరి మున్సిపల్ పరిధిలోనీ రాయగిరి లో ఉన్న సహృదయ వృద్ధ అనాథ ఆశ్రమం" లో ఆయన ఆశ్రమవాసులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు నాగరాజును అభినందిస్తూ.. పుట్టినరోజున విందు వినోదాలకు దూరంగా ఉండి, వృద్ధుల ఆకలి తీర్చడం గొప్ప విషయమని కొనియాడారు. నాగరాజు మాట్లాడుతూ.. 'సమాజానికి సేవ చేయడంలోనే నిజమైన తృప్తి ఉంది. జర్నలిస్టుగా బాధ్యతను నిర్వహిస్తూనే, తోటి వారికి సాయం చేయడం నా ధర్మంగా భావిస్తున్నాను' అని పేర్కొన్నారు.గుర్రాల నాగరాజు కేవలం జర్నలిస్టుగానే కాకుండా, ఆర్ ఏం ఫౌండేషన్' వ్యవస్థాపకునిగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాల నిర్మూలన సంఘం యూత్ జాయింట్ సెక్రటరీగా ఉంటూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ఆయన చేపడుతున్న ఈ సామాజిక కార్యక్రమాలను పలువురు జర్నలిస్ట్ మిత్రులు, సామాజికవేత్తలు అభినందిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సుధగాని నవీన్ గౌడ్, విద్యుత్ ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అదేపు శ్రీకాంత్ , ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి ఫలితాల్లో శ్లోక స్కూల్ విద్యార్థుల ప్రతిభ

సూర్యాపేట(జనంసాక్షి): బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్లోక ది స్కూల్ విద్యార్థులు మరోసారి అద్భుత ఫలితాలతో తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ ఈ విజయానికి ప్రధాన కారణం విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారమని తెలిపారు. క్రమశిక్షణతో చదివిన విద్యార్థులు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించడం గర్వకారణమని అన్నారు. ఈ ఫలితాల్లో సింగం అక్షిత 600 మార్కులకు 591 మార్కులను సాధించినట్లు తెలిపారు. శ్రీపాది శ్రీ విజ్ఞ 589, కొత్తపల్లి కౌశిక్ రెడ్డి 587, తొగర్ కీర్తిక 582, కుంచం వైష్ణవి 581, యాద్రంశెట్టి హర్షిత 580, ఎం.యశ్వంత్ 580 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. 550కు పైగా మార్కులు సాధించిన వారు 32 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు.మొత్తం 78 మంది విద్యార్థుల్లో 66 మంది విద్యార్థులకు 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల ఉన్నత ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిందన్నారు.వంద శాతం ఉత్తీర్ణత శాతంతో తమ విద్యార్థులు ఫలితాల్లో అగ్రభాగాన నిలవడం పట్ల ఆనందంగా ఉందన్నారు. తేజ స్కూల్ కు చెందిన విద్యార్థి ఏం.యశ్వంత్ 580 మార్కులు సాధించినట్లు తెలిపారు.ఆ పాఠశాలలో మొత్తం 18 మంది పదో తరగతి విద్యార్థులు ఉండగా 12 మంది 500కు పైగా మార్కులను సాధించినట్లు తెలిపారు.



# ఇంద్రియాలలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ సహకారంతో బుధవారం మండలంలోని ఇంద్రియాల గ్రామంలో భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాలయ్య యాదవ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీశైలం లబ్ధిదారుడు గారిసే ఆశిష్‌కు రూ.48,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రియాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పానుగంటి లింగస్వామి, పావిరాల మహేందర్ యాదవ్, మైపాల్ నాయక్, బుర్రి రమేష్ రెడ్డి, పానుగంటి రమేష్, మొగిలి పాక అనిల్, ఎస్.కె. రసూల్, జింక సత్తయ్యతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పది ఫలితాల్లో గ్రీన్ వుడ్ పాఠశాల

# విద్యార్థుల ప్రభంజనం

**○584 మార్కులతో నియోజకవర్గ టాపర్ గా రాజేశ్వరి**
**○పాఠశాలలో వంద కు వంద శాతం ఉత్తీర్ణత**

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో హుజూర్ నగర్ గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థులు సంచలన ఫలితాలు నమోదు చేశారని విద్యా సంస్థ చైర్మన్ తుమ్మలూర్ద్ మరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీన్ వుడ్ స్కూల్ విద్యార్థినీ రాజేశ్వరి 600 మార్కులకు గాను 584 మార్కులు సాధించి నియోజక వర్గ టాపర్ గా నిలిచిందని అన్నారు. అదే విధంగా నేహా రెడ్డి 578, సిద్ధిక 578, లోకేష్ 576, సాయి ద్విజ 576, అక్షయ 575, సాత్విక 575, వీర నరసింహారావు 575, శ్రీకర్ 575 మార్కులు, సనా సిద్ధిక 574, యామిని 571, నవ్య శ్రీ 570, సఫియా 570 మార్కులు సాధించారని తెలిపారు. తమ విద్యార్థులు 148 మంది పరీక్ష రాయిగా 148 మంది ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 570 కి పైగా మార్కులు 13 మంది, 550 కి పైగా 48 మంది, 500కి పైగా 112 మంది అత్యధిక మార్కులు సాధించారన్నారు. విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు చైర్మన్ తుమ్మలూర్ద్ మరెడ్డి డైరెక్టర్ సరిత, ప్రిన్సిపల్స్ కృష్ణ రావు, రాజారెడ్డి, అకడమిక్ కోర్డినేటర్ భూపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్టీసీ డ్రైవర్ జబ్బు వెంకటయ్య యాదవ్ యాదమ్మల కుమారుడు శివప్రసాద్ యాదవ్ సంధ్యల వివాహం బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవ రెడ్డి, ఎంఏ సిరాజ్ ఖాన్, డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, మారుపాకుల సురేష్ గౌడ్, ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, మేకల శ్రీనివాస్ యాదవ్, అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్, కుంభం శ్రీనివాస్ గౌడ్, పందుల వెంకటయ్య, రామావత్ లాలు నాయక్, వస్కుల బక్కలయ్య, వరికుప్పల శ్రీనివాస్, గంధం సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**

# ఫ్యూచర్ సిటీలో ఫ్యూచర్ ఎక్కడ కనిపించడం లేదు

**○యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కడ కల్పించారు.?**
**○ఫ్యూచర్ సిటీలో రైతులు కోల్పోయే భూములు అనేకం ఉన్నాయి**
**○ప్రజా ఉద్యమాలను బలహీన పరిచి ప్రజా ఉద్యమాలపై నియంతృత్వం కోసం ముఖ్యమంత్రి అడుగులు**
**○ఎస్ వీరయ్య సిపిఎం పార్టీ కేంద్ర కమిటి సభ్యులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**ఫ్యూచర్ సిటీ పేరుతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్ ఖాన్ పేటలో పోలీస్ కమిషనరేట్ కు శంకుస్థాపన చేయడం జరిగింది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసమే ఫ్యూచర్ సిటీ అని ప్రకటించడం జరిగింది ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటి సమావేశంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ పేరుతో చేసిన శంకుస్థాపనలో ఎంతమంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు చెప్పలేదు. ఫ్యూచర్ సిటీలో ఎంత మంది రైతులు భూములు కోల్పోతున్నారు చెప్పలేదు ఎంతమందికి ఫ్యూచర్ సిటీలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు స్పష్టత లేదు అని వారు అన్నారు. ముఖ్యమంత్రి ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా పోలీస్ కమిషనరేట్ కు శంకుస్థాపన చేయడం మీద ఉన్న అత్యుత్సాహం ప్రజలకు రైతులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై లేదు అని ప్రజా ఉద్యమాలను బలహీన పరిచి విధానాలు నిరంకుశత్వాన్ని పెంచిపోషించడమే తప్ప మరొకటి కాదు అని వారు అన్నారు.అదేవిధంగా బిఆర్ఎస్ నాయకత్వం 25 సంవత్సరాల ఆత్మ అవలోకనంలో తేల్చుకున్నది ఏమిటి అని వారు ప్రశ్నించారు.మొదటి దఫాలో రాష్ట్ర సాధన కోసం పని చేసి రెండవ దఫాలో పాలకులుగా వ్యవహరించి జాతీయ స్థాయి లో ఆశలు పెంచుకున్నారు ఓడిపోయారు ప్రతిపక్ష పాత్ర దశకు వచ్చారు అని తెలంగాణ వస్తే సింగిల్ పాయింట్ ప్రోగ్రామ్



అమలు చేస్తామని 9:30 సంవత్సరాల కాలంలో మౌలిక సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని ఇంకా తెలంగాణ సెంటిమెంట్ లోనే ఉన్నారని వారు అన్నారు. తెలంగాణ ప్రజానీకం ప్రభుత్వ పనితనం చూస్తారు తప్ప సెంటిమెంటును కాదని వారు అన్నారు సంక్షేమ పథకాల అమలు చేయక ఒక్క రైతు బంధు మీదనే ఆధారపడటం వల్ల ఓటమి పాలయ్యారని కేజీ టు పీజీ ఉచిత విద్య, దళితులకు మూడెకరాల భూమి, ఖాళీ పోస్టుల భర్తీ నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అమలు జరిపి ఉంటే ఇతర ప్రభుత్వాల కంటే భిన్నంగా బిఆర్ఎస్ ను ఆదరించే వారిని వారు అన్నారు. వాగ్దానాల అమలు లేదు ఒకవైపు ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్న లోపాలను సరిదిద్దుకోకపోగా జాతీయ పార్టీగా ఎదగాలని అత్యాశకు వెళ్లారని వారన్నారు. బిఆర్ఎస్ నాయకత్వంలో తమ ఓటమికి ఆత్మవిమర్శ బిజెపి పట్ల స్పష్టమైన వైఖరి ప్రజా సమస్యల పరిష్కారం అయ్యే దిశగా వారి పోరాటం ఉండాలని వీటిని బట్టి బిఆర్ఎస్ భవిష్యత్తు ఉంటుందని వారు గుర్తు చేశారు.

అదేవిధంగా జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ 2026 27 వార్షిక బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు నిధులు కేటాయించడంలో గతంలో బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ చిన్నచూపుతో ఉన్నాయని నిధులు తీసుకురావడంలో జిల్లా మంత్రులు ఎక్కడ కూడా ప్రయత్నం చేసినట్టు కనిపించిన దాఖలాలు లేవని అన్నారు. భవిష్యత్తులో సిపిఎం పోరుబాట ద్వారా వెలుగులోకి వచ్చిన సమస్యలపై ప్రజా ఉద్యమాలు బలోపేతం చేస్తామని అన్నారు. వీరితోపాటు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, గుంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి సిర్పంగి స్వామి దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, బొడ్డుపల్లి వెంకటేష్, ఎండి పాషా, బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, ఎంఎ ఇక్బాల్, మద్దెపురం రాజు, వనం ఉపేందర్, రాచకొండ రాములమ్మ, అవ్వారు రామేశ్వరి, గోషిక కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ ఎస్ సి ఫలితాలలో క్రిష్ణవేణి విద్యార్థుల ప్రభంజనం

**రామన్నపేట, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు 34 మంది పరీక్షలకు హాజరుకాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి తెలిపారు. అప్పం సహస్ర 567/600 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో, రింషా సదాఫ్ 565/600 మార్కులతో ద్వితీయ స్థానంలో, ఎస్. ప్రణతి 560/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరై 35 మందిలో 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి.యాదగిరి, డైరెక్టర్ జె.మణి, ఉపాద్యాయులు రషీద్,మురళి, శ్రీనివాస్, మల్లేష్, అలీమ్, సత్తయ్య ఇతర ఉపాద్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

# పదిలో మెరుగైన ఫలితాలు

**లకనగల్లు ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. మండలంలోని కనగల్ మోడల్ స్కూల్లో విద్యను అభ్యసించిన బి ఝాన్సీ 600 మార్కల గాను 556 మార్కులను సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచింది. చిన్న మాదారం హై స్కూల్ కు చెందిన సిహెచ్ వైష్ణవి 600 మార్కులకు గాను 534 మార్కులను సాధించి ద్వితీయ స్థానంలో, ఇదే స్కూల్ కు చెందిన జె శిరీష 532 మార్కులతో తృతీయ స్థానం లో నిలిచారు.జి ఎడవెల్లి హైస్కూల్లో విద్యనభ్యసించిన బి దివ్య ప్రియ 529, దొరేపల్లి హైస్కూల్లో విద్యనభ్యసించిన బి పవన్ సాయి 524, మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థులు జె.పల్లవి 521 కే నవీన్ 519, ఏ సంధ్య 505, కేజీవీబీ పాఠశాలలో విద్యనభ్యసించిన ఆర్ కావ్య శ్రీ 504 మార్కులను సాధించగా ఆయాపాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించడం జరిగిందని ఎంఈఓ పద్మ తెలిపారు. పరీక్ష ఫలితాలను చూసినట్లయితే 335 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 325 మంది విద్యార్థులు ఉత్తీర్ణత అవ్వడంతో మండలం 97 శాతంగా నమోదైనట్లు ఎంఈఓతెలియజేశారు.

# పదవ తరగతిలో 99.77 ఉత్తీర్ణత

## మండల విద్యాశాఖ అధికారి, బోయిన లింగయ్య



**తుంగతుర్తి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
పదవ తరగతి ఫలితాల్లో తుంగతుర్తి మండలంలో 99.77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య తెలిపారు, బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలకు 454 మంది విద్యార్థులు హాజరుకాగా 453 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు, మండల పరిధిలోని గొట్టిపర్తి (94 శాతం) జిల్లా పరిషత్ పాఠశాల మినహా అన్ని పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు, మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన వెలుగు లికిత 569 మార్కులు , ద్వితీయ స్థానం మేరీ మదర్ పాఠశాలకు చెందిన షేక్ యాసిన్ 556 మార్కులు సాధించినట్లు తెలిపారు.

## కొత్తపల్లి గ్రామంలో కిశోర బాలికలు, మహిళలకు అవగాహన సదస్సు

**హాలియా జనం సాక్షిఏప్రిల్ 29:**
కొత్తపల్లి గ్రామ పరిధిలో కిశోర బాలికలు, మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయబడింది. ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ గార్లపాటి గోవర్ధన్ పాల్గొన్నారు. అనుముల ప్రాజెక్ట్ ఏసీడీపీఓ సువర్ణ మాట్లాడుతూ, టీనేజ్ గర్భధారణలు, పిల్లలపై లైంగిక వేధింపులు, కౌమారదశ సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 100), చైల్డ్ మ్యారేజ్, మేనరిక వివాహాల వల్ల కలిగే నష్టాలు, అక్రమ దత్తతలు, డ్రగ్స్, సోషల్ బుల్లింగ్ వంటి అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె. రమాదేవి, పంచాయతీ సెక్రటరీ రియాజ్, సీసీ సైదులు, సంఘ బంధం లీడర్లు జయమ్మ, మంగమ్మ, పార్వతి, ఆశాలు, అంగన్‌వాడి టీచర్లు వజ్రమ్మ, గోవిందమ్మ తదితరులు, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.





కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన సుపరిచితులు, సీనియర్ ఆర్టీసీ డ్రైవర్ జబ్బు వెంకటయ్య యాదవ్ యాదమ్మల కుమారుడు శివప్రసాద్ యాదవ్ సంధ్యల వివాహం బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు, ముత్యాల రవికుమార్ యాదవ్, రావుల సత్యనారాయణ, పులిపాటి సన్నీ,గుండాల వెంకట్ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**జనంసాక్షి, కొండమల్లేపల్లి.**



## కప్రాయిపల్లిలో పిపిసి సెంటర్ ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
పిఎసిఎస్ జూలూరు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కప్రాయిపల్లి గ్రామంలో పిపిసి సెంటర్‌ను సర్పంచ్ రాగీరు నర్మదా సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ జూలూరు సీఈఓ రెబ్బస్ నర్సింహ్మా, వార్డ్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి డాక్టరేట్ పట్టా ప్రధానం

● అతని విద్యాభ్యాసం అంత ప్రభుత్వ బడులలోనే ● కృషికి ఫలితం దక్కిందన్న డాక్టర్ కొండ గణేష్

**కనగల్లు, ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబంలో పుట్టి కార్పోరేట్ విద్యాసంస్థల వైపు కన్నెత్తి చూడని మండలంలోని అమ్మగూడెం గ్రామానికి చెందిన కొండా వెంకటేశం-అంజమ్మల కుమారుడు కొండా గణేష్ తన విద్యను పూర్తిగా ప్రభుత్వ బడులలోనే కొనసాగించాడు. అమ్మ గూడెం పాఠశాలలో 5వ తరగతి వరకు, కనగల్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివి ప్రథమ స్థానంలో మార్కులను సాధించి, ఇంటర్ ప్రభుత్వ బాలురజూనియర్ కళాశాల, డిగ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల, ఎంబీఏ పాలమూరు యూనివర్సిటీలో విద్యనభ్యసించి ఏ పరీక్ష ఫలితాలలోనైనా ప్రథమ స్థానములోనే నిలిచాడు. చదువుపై ఉన్న మమకారంతో మొక్కవోని ధైర్యంతో ఎలాగైనా పి . హెచ్. డి పట్టాని సాధించాల నే తపనతో ఉస్మానియా యూనివర్సిటీలో బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్లో చేరి డాక్టర్ జి.విద్యాసాగర్ రావు మార్గ నిర్దేశంతో"ఏ స్టడీ ఆన్ హ్యూమన్ రిసోర్స్ ప్రాక్టీస్ ఆఫ్ సెలెక్ట్ హాస్పిటల్ ఇన్ హైదరాబాద్; అనే పాఠ్యాంశంపై పలు రకాల పరిశోధనలు గావించి రాష్ట్రంలోని హాస్పిటల్ లో ఆరోగ్య జాగ్రత్తలపై, మానవ వనరుల కొరత, వారికి సరైన సదుపాయాలు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందినప్పుడే అద్భుతమైన ఫలితాలు వస్తాయని కొండ గణేష్ తన పరిశోధనలు గుర్తించటం జరిగినందున ఉస్మానియా యూనివర్సిటీ గణేష్ కు డాక్టరేట్ (పి. హెచ్. డి) పట్టాను అందజేసి గౌరవించింది. ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ నా విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించి నేను ఎంచుకున్న లక్ష్యానికి చేరువయేలా చేసిన డాక్టర్ జి విద్యాసాగర్ రావు, ఓయూ వార్డెన్ డాక్టర్ జి శ్రీనివాసరావు, ప్రొఫెసర్ కాసిం, ప్రొఫెసర్ శ్రీరాములు, ప్రొఫెసర్ జహంగీర్, డాక్టర్ తుంగ బాలు, డాక్టర్ దూదిమెట్ల బాలరాజు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఆత్మీయ మిత్రులకు ఈ సందర్భంగా




కృతజ్ఞతలు తెలిపారు.

# భువనగిరిలో ఘనంగా బెల్లి లలిత 52వ జయంతి వేడుకలు

## రాజకీయాలకు అతీతంగా నేతలు, ప్రజా సంఘాల నివాళులు

**భువనగిరి, ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
తెలంగాణ గానకోకిలగా పేరొందిన బెల్లి లలిత 52వ జయంతి వేడుకలు బుధవారం భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ గానకోకిల బెల్లి లలిత విగ్రహ కమిటీ, ఆమె కుమారుడు సూర్యప్రకాశ్, జన్ని వెన్నెల సమన్వయకర్తలుగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. రాజకీయ పార్టీలకు, కులమతాలకు అతీతంగా పట్టణంలోని ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై బెల్లి లలితక్కకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్ యాదవ్ మాట్లాడుతూ, బెల్లి లలితక్క విగ్రహ కమిటీకి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠాపన జరిగే వరకు అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బెల్లి లలితక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,



సామాజిక మార్పు కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి ఆమె జయంతిని నిర్వహించడం ఆమె పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, కనుకుంట్ల బాబురావు, చిక్కుల వెంకటేశం, శ్రీనివాస్ నేత, తోటకూర వెంకటేష్, తుమ్మేటి పండు యాదవ్, జలిగం విఘ్నేష్, హమీద్, మర్రి పాండు, ర్యాకల రమేష్, గుండెబోయిన సురేష్, హరినాథ్, దండ బోయిన శ్రీశైలం, రాములు, చిన్నం శ్రీనివాస్, గండు బసవయ్య, పర్వతం దశరథ, కాశపాక మహేష్, పాకరాజు, శ్రీరామ్ మురళీకృష్ణ, చిలుకల రమేష్, ఉదరి రామరాజు, కొత్త భారత్, రత్నపురం ప్రవీణ్, రాసాల నరసింహ, శ్రీరామ్ శరత్ యాదవ్, తుమ్మేటి శ్రీశైలం, బాలస్వామి, రాసాల నవీన్, బర్రె కరుణాకర్, మేకల ఆంజనేయులు, రాసాల నరసింహ, ఉదయ్, మచ్చగిరి, ఉదరి బాలరాజు యాదవ్, ఏడుమేకల లక్ష్మణ్, ఏనుగు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట (జనంసాక్షి):**
బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ కాకతీయ హైస్కూల్ విద్యార్థులపాఠశాల కరస్పాండ్ సంతోష్ అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు డి.అక్షయ రాహుల్ 581, డి.కృష్ణ 572, ప్రజ్వల్ 571, శ్రీ సాత్విక్ గౌడ్ 570, సహస్ర 569, అంజలి 567, అనిల్ కుమార్ 565, సాయి తేజ 563, శ్రీశాన్వి 548, స్వప్న 544, బాంధవి 542 ,రిషిత రెడ్డి 539, రాంచరణ్ 528, శ్రీహర్ష 527, నందిత 521 మార్కులు సాధించారని తెలిపారు. తమ పాఠశాలలో మొత్తం 25 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, వారిలో 18 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషిచేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మండల్ టాపర్గా గవర్నమెంట్ స్కూల్ విద్యార్థిని

**తుర్కపల్లి ,ఏప్రిల్ 29 (జనంసాక్షి)**



పదవ తరగతి ఫలితాల్లో తుర్కపల్లి మండల టాపరుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మంచిరోని మామిండ్లు గ్రామానికి చెందిన తాటికొండ వైష్ణవి 564 మార్కులతో మండల టాపర్గా నిలిచింది. రెండవ స్థానంలో పడాల ముత్యాల్ హైస్కూల్ కు చెందిన నజియా సుల్తానా 555 మార్కులు, మూడవ స్థానంలో పడాలా ముత్యాలు హై ఎస్కూల్ కు చెందిన మణికంఠ 547 మార్కులతో నిలిచారు. తుర్కపల్లి మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మాదాపురం, వాసాలమర్రి, తుర్కపల్లి, దత్తాయిపల్లి ,రుస్తాపురం, వీరారెడ్డిపల్లి, గంధ మల్ల, ములకలపల్లి, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ రాంపూర్ తండా, కేజీబీవీ రాంపూర్ తండాలోని పాఠశాలలో మొత్తం 10 ప్రభుత్వ పాఠశాలల్లో 100% విద్యార్థులు పదవ తరగతి ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భంగా మండల ఎంఈఓ మంజూష రాణి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మండల టాపర్ వైష్ణవి అభినందిస్తున్నట్టు తెలిపారు. ఆమె స్ఫూర్తితో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకొని మంచి ప్రతిభ చాటాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు తమకు అందుబాటులో ఉన్న పాఠశాలలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు.ఈ సంవత్సరం వచ్చిన ఫలితాలు మా పాఠశాలలోని ఉపాధ్యాయులకు విద్యార్థినీ విద్యార్థులకు సంతోషాన్ని కలగజేస్తూ అదే విధంగా మా బరువు బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.

## పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కేజీవీబీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పది ఫలితాల్లో తిరుమలాయపాలెం కేజీవీబీ జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. తెలంగాణ ప్రభుత్వం 2025... 2026 విద్యా సంవత్సరం గాను పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆరు సబ్జెక్టుల గాను సుమారు నెలరోజులపాటు వార్షిక పరీక్షలు నిర్వహించింది మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు సబ్జెక్టు సబ్జెక్టుకు విద్యార్థులు చదువుకునేందుకు ఎసులుబాటు కల్పించి పరీక్షలు నిర్వహించింది. తెలంగాణ విద్య బోర్డు బుధవారం విడుదల చేసిన పది ఫలితాల్లో తిరుమలయపాలెం కేజీవీబీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు మండలంలోని మొత్తం నాలుగు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా మొత్తం 591 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 554 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ ఉత్తమ ఫలితాల్లో జల్లేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన జల్లేపల్లి విద్యార్థిని మేకల జ్ఞానేశ్వరి 581 మార్కులు సాధించి మండల ఫస్టు జిల్లా సెకండ్ గా నిలిచింది పిండిప్రోలు ప్రభుత్వ పాఠశాలలో చదివిన








బాలాజీ నగర్ తండాకు చెందిన బోడ భరత్ 577 మార్కులు సాధించి మండల ద్వితీయ స్థానంలో నిలిచారు. తేట్టెలపాడు, మాదిరిపురం పాఠశాలల్లో చదివిన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు దారా రాజేష్ విజయ కుమారి కే రమకుమారి వీరస్వామి మధుసూదన్ గోపాల్ రావు కృష్ణమోహన్ సీతారాంరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ ఎస్ సి ఫలితాలలో రఘునాథపురం ప్రభంజనం

**రాజాపేట ఏప్రిల్ 29(జనంసాక్షి):**




ఎస్ ఎస్ సి ఫలితాలలో రాజపేట మండలం రఘునాథపురం ఉన్నత పాఠశాల, ప్రభంజనం సృష్టించింది.ఈ ఫలితాలలో మండల ప్రథమ స్థానాన్ని కీసరి ప్రజ్వల్ 569, తృతీయ స్థానాన్ని శెట్టి భాను శ్రీ 565 పొందగా 550 మార్కులకు పైగా 11 మంది సాధించగా 500 మార్కులకు పైగా 30 మంది సాధించడం విశేషం. ఈ ఫలితాలలో పాఠశాల నుండి బాలురు 29 మంది మరియు బాలికలు 32 మంది మొత్తంగా 61 మంది పరీక్షకు హాజరుకాగా 100% అనగా 61 మంది విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. మనోజ్ కుమార్ ,గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ , గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో అభినందించారు. అనంతరం ఇట్టి ఫలితాలను అందించడంలో కృషిచేసిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు కే .మనోజ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కే.శ్రీనివాస చారి ,ఎస్. వెంకటేశ్వర్లు, వై.బాలకృష్ణ, టి. శ్రీహరి, ఎన్. కృష్ణమూర్తి పాల్గొని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో ఎస్సీ అభివృద్ధి శాఖ వసతి గృహ విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం, (జనంసాక్షి) :



నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాలలో జిల్లాలోని ఎస్సీ అభివృద్ధి శాఖ వసతి గృహ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 39 వసతి గృహాల నుండి మొత్తం 516 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 474 మంది ఉత్తీర్ణత సాధించడం పట్ల జిల్లా ఉపసంచాలకులు గుడికందుల జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఈ విజయానికి కృషి చేసిన వసతి గృహ సంక్షేమాధికారులు, సహాయ సంక్షేమాధికారులను ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ముఖ్యంగా సత్తుపల్లి బాలికల వసతి గృహానికి చెందిన ఆర్. కార్తీక 557 మార్కులు సాధించి బాలికల విభాగంలో టాపర్గా నిలవగా, సత్తుపల్లి బాలుర వసతి గృహానికి చెందిన ఎం. తన్విష్ 552 మార్కులతో బాలుర విభాగంలో అగ్రస్థానంలో నిలిచారు. వసతి గృహాలలో 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేయడం, ట్యూటర్ల ద్వారా శిక్షణ ఇవ్వడం, స్టడీ మెటీరియల్ పంపిణీ మరియు పరీక్షల సమయంలో పౌష్టికాహారంతో కూడిన ప్రత్యేక మెనూ అందించడం వల్లే విద్యార్థులు ఈ స్థాయిలో ఫలితాలు సాధించగలిగారని ఆమె వివరించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి ఎదుగుదలకు సాంఘిక సంక్షేమ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జ్యోతి పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కార్పొరేట్ కళాశాల ప్రవేశాలు, ఉపకార వేతనాలు వంటి పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే విద్యాసంవత్సరంలో ఎస్సీ విద్యార్థులు తమకు సమీపంలోని వసతి గృహాల్లో చేరి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

## కల్లూరు మండలంలోఎస్ఎస్సి ఫలితాల్లో 100% ఫలితాలు సాధించిన పలు ప్రభుత్వ, పాఠశాలలు

**కల్లూరు ఏప్రిల్ 29(జనంసాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన 2026 విద్యా సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాల్లో కల్లూరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు 100% ఫలితాలు సాధించి సత్తా చాటాయి. కల్లూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు, మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 100% ఫలితాలు సాధించారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కల్లూరు నందు పదవ తరగతి విద్యార్థులు మొత్తం 80 మంది పరీక్ష రాయగా 80 మంది ఉత్తీర్ణత చెందినారని గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 100% ఫలితాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పి. కనకదుర్గ . తెలియజేశారు.వి. ఉషశ్రీ 552/600మార్కులతో ప్రథమ స్థానాన్ని సాధించగా, బి. రమ్య551/600 మార్కులు కె . శ్రీ మీనాక్షి551/600 మార్కులతో ఇద్దరు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఎం. షాలిని దేవి 550/600 మార్కులతో తృతీయ స్థానంలో ఉంది. 500 నుండి 500లకు పైగా మార్కులు సాధించినవారు40 మందికి ఉన్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కనక దుర్గ తెలిపారు. అత్యుత్తమ మార్కులతో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ హై స్కూల్ చంద్రుపట్ల 32 మంది విద్యార్థులుపరీక్షలకు హాజరు కాగా 31 మంది ఉత్తీర్ణులై 96.8% ఫలితాలు సాధించారు. ఈ పాఠశాలకు చెందిన రామిశెట్టి వెన్నెల 571 /600 మార్కులు సాధించి పాఠశాల టాపర్గా నిలిచారు. పి ఎం శ్రీ గవర్నమెంట్ హై స్కూల్ కల్లూరు 74 మంది హాజరు కాగా 70 మంది ఉత్తీర్ణత సాధించారు జడ్పీహెచ్ఎస్ పేరువంచ 11 మందికి 11 మంది ఉత్తీర్ణులైవంద శాతం ఫలితాలు సాధించారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాలలు చెన్నూరు 27 కి 27 పాస్, ఎర్ర బోయినపల్లి పాఠశాల 11కి 11, పాస్, వెన్నవల్లి 7 టు 7 పాస్, 100% ఫలితాలు సాధించారు. కల్లూరు లోని జడ్పీ గర్ల్స్ హై స్కూల్ 36 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 35 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులై 96.8% ఫలితాలు సాధించారు. జడ్పీఎస్ఎస్ బత్తులపల్లి 14 కి 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత తో వంద శాతం ఫలితాలు సాధించారు చిన్న కోరుకొండి జడ్పీఎస్ఎస్ పాఠశాలల నుంచి 46 మంది పదో తరగతి పరీక్షలకు హాజరుకాగా 46 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఫలితాలు సాధించారు. గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో 16 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 15 మంది ఉత్తీర్ణత సాధించారు ఈ పాఠశాలలో 93.75% ఫలితాలు సాధించడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో విద్యనపసించి పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.



## కేజీబీవీలో 100 శాతం ఉత్తీర్ణత

**శంకరపట్నం ఏప్రిల్ 29 జనంసాక్షి:**శంకరపట్నం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 41 మంది పరీక్ష రాయగా, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని సాధించినట్టు ఎస్ ఓ మాధవి పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన బి. వర్షిత 570 మార్కులు సాధించింది. ఓ. వర్షిత 554, ఎస్. రుత్విక 543 మార్కులతో తరువాత స్థానాల్లో నిలిచారు. విద్యార్థుల ఈ విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.





## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి 20 వేలు ఆర్థిక సాయం



వైరా ఏప్రిల్ 29న జనంసాక్షి
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని కి రూ 20.000 లను జిల్లా మార్కెట్ కోఆర్డినేటర్ లయన్ లగడపాటి ప్రభాకర్ రావు పుట్టినరోజు పురస్కరించుకుని వారి దాతృత్వం తో బుధవారం మున్సిపల్ కార్యాలయం లో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ద్వారా అనేకమంది విద్యార్థిని విద్యార్థులకు చదువులు నిమిత్తం సహాయ సహకారాలు అందించామని పై చదువులు నిమిత్తం ఎంతోమందికి ఆర్థికంగా ఆదుకున్నామని తెలిపారు. విద్యార్థి విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రెటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ లయన్స్ క్లబ్ సభ్యులు ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావ్ సుగ్గల మాధవి తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో అలుపెరుగని శ్రామికుడికి విరామం



**150 రూపాయల వేతనంతో మొదలైన జీవిత ప్రస్థానం**

**38 సంవత్సరాల పాటు విధి నిర్వహణలో అంకితభావం..**

**విద్యుత్‌శాఖ లైన్ ఇన్స్పెక్టర్గా పదవీ విరమణ పొందుతున్న యడ్ల ప్రభాకర్**

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 29 (జనంసాక్షి )**
విధి నిర్వహణలో అలుపెరగని శ్రామికుడికి ప్రజల నిరాజనం నిరుపేద కుటుంబంలో పుట్టి కుటుంబ బాధ్యతలు అన్ని తన భుజస్తంభాలపై వేసుకొని 150 రూపాయల వేతనంతో మొదలైన ఆయన ప్రస్థానం 38 సంవత్సరాలు పాటు విద్యుత్ శాఖ లో శ్రామికుడిగా చేరి అంచలంచ లుగా ఎదుగుతూ లైన్ ఇన్స్పెక్టర్గా పదవి విరమణ పొందుతున్న యడ్ల ప్రభాకర్ కు తోటి ఉద్యోగుల తో పాటు పలు గ్రామాల ప్రజలు ఆయన చేసిన సేవలను కొనియాడారు తిరుమలాయపాలెం మండల పరిధిలోని వేదుల చెరువు గ్రామంలో యడ్ల మల్లయ్య నాగమ్మ దంపతులకు నలుగురు సంతానం కాగా పెద్ద కుమారుడు యడ్ల ప్రభాకర్.. నిరుపేద కుటుంబంలో పుట్టిన ప్రభాకర్ ఇంటికి పెద్ద కొడుకు కావడం కుటుంబ భారమంతా తన భుజస్తంభాలపై వేసుకొని కుటుంబాన్ని మోస్తూ శ్రమించాడు మొదట విద్యుత్ శాఖ కార్మికుడిగా మొదలైన ఆయన జీవిత గమనం విలేజ్ వర్కర్ గా పని చేసుకుంటూ 2003లో ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిగా విధి నిర్వహణలో. తిరుమలాయ పాలెం, ఖమ్మం రూరల్ బయ్యారం మండలాలలో పనిచేసి ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఒకానొక సమయంలో విద్యుత్ షాకు కు గురై చావు చివర అంచుల వరకు వెళ్లి తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకొని మళ్ళీ విధి నిర్వహణలో తనదైన పాత్ర పోషించాడు. తోటి ఉద్యోగులతో పాటు గ్రామాలలో ప్రజల మన్ననలు పొందిన ప్రభాకర్.. పలుపదోన్నతులు పొందాడు ఏప్రిల్ 30న పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్ ను తోటి ఉద్యోగులతో పాటు పలు గ్రామాల ప్రజలు ఆయనను ప్రశంసించారు.



### మంత్రి పొంగులేటికి ఖమ్మం రూరల్ విలేకరుల వినతిపత్రం

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 29(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఖమ్మం రూరల్ మండల విలేకరులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు.ఈ మేరకుఆరేంపుల గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో విలేకరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్యను పరిశీలించి త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విలేకరులు వెంకటేశ్వర్లు (సాక్షి), ఉపేందర్ (ఆంధ్రజ్యోతి), రంగారావు (ఆంధ్రప్రభ), లక్ష్మణ్ (నమస్తే తెలంగాణ), అశోక్ (ప్రజాపక్షం), వెంకట్ (జనం సాక్షి), మురళి (ఉదయం) పాల్గొన్నారు.

## పది ఫలితాలలో అమ్మాయిలు టాప్






**ములకలపల్లి ఏప్రిల్ 30 జనంసాక్షి :**
పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అమ్మాయిల హవా కొనసాగింది. బింగి సౌమ్యశ్రీ 556 మార్కులతో మండల టాపరుగా నిలవగా, ప్రముఖ జర్నలిస్ట్ పవన్ కుమార్ కుమార్తె తన్నీరు దివ్యశ్రీ 547 మార్కులతో మండల సెకండ్ సాధించి సత్తా చాటారు. ఈ ఫలితాల్లో మొత్తంగా అమ్మాయిలే పై చేయి సాధించడం జరిగింది. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 95% ఉత్తీర్ణత శాతంతో 77 మంది విద్యార్థులకు గాను 73 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగింది. పూసుగూడెం పాఠశాలలో 94% ఉత్తీర్ణత తో 32 మంది గాను 30 మంది పాసవగా, జగన్నాథపురం 92% ఉత్తీర్ణతతో 37 మందికి 34 మంది, ములకలపల్లి లో 92శాతం ఉత్తీర్ణతతో 53 మందికి 49 మంది, కస్తూర్బా పాఠశాలలో 89% ఉత్తీర్ణులతో 46 మందికి 40 మంది, పొగళ్లపల్లి పాఠశాలలో 89 శాతం ఉత్తీర్ణత తో తొమ్మిది మందికి గాను ఎనిమిది మంది, కమలాపురం పాఠశా లలో 94 శాతం ఉత్తీర్ణత తో 30 మంది కి 28 మంది, జీవన్ జ్యోతి పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత తో 16 మందికి 16 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగింది. మండల వ్యాప్తంగా 92.6 శాతం ఉత్తీర్ణతతో 300 మంది విద్యార్థులకు గాను 287 మంది విద్యార్థులు పాస్ అవ్వడం జరిగింది.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలి మృతి

**తుంగతుర్తి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కొనతం భాగ్యమ్మ (70) తన కుమారుడు మరణించడంతో కోడలితో నివసిస్తుంది, తనకున్న వ్యవసాయ పొలాలను కౌలుకు ఇచ్చి జీవనాధారం గడుపుతుంది ఈ క్రమంలో మంగళవారం ఉదయం తన ఇంట్లో మంచంలో అనుమానాస్పదంగా మృతి చెందింది, దీంతో కోడలు అయిన మధురవాణి సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో ఉన్న మృతురాలి కూతురైన ఉప్పు శోభారాణి కి మృతి చెందిన విషయం తెలియపరిచింది, గ్రామానికి వచ్చిన ఆమె దహన సంస్కారాలు చేసే క్రమంలో స్నానం చేపిస్తుండగా ఒంటిపై గాయాలు కనబడటంతో తన తల్లి మరణం పై అనుమానం కలగగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది, దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### కల్లూరు మండల ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన బాలాజీ హై స్కూల్ విద్యార్థులు



**కల్లూరు ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో కల్లూరు పట్టణంలో గల బాలాజీ హై స్కూల్ విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించినట్లు కరస్పాండెంట్ వలసాల బాలాజీ తెలిపారు. శీలం. అశ్విన్ రెడ్డి, 590/600, ప్రథమ,నూతలపాటి కౌశిక్ 584/600 మండల ద్వితీయ, స్థానాలు సాధించారు, మొత్తం విద్యార్థులు 69 మందికి గాను , 69 మంది ఉత్తీర్ణ సాధించి నూరు శాతం ఫలితాలను సాధించారు, 550 పైన మార్కులు, 15 మంది, 500 పైన మార్కులు32, విద్యార్థులు సాధించినట్లు ఆయన తెలిపారు తెలుగులో 100 మార్కులు ఒకరికి, గణితంలో వంద మార్కులు ముగ్గురుకి, సాంఘిక శాస్త్రంలో 100 మార్కులు, ముగ్గురికి వచ్చినట్లు ప్రిన్సిపాల్ బాలాజీ తెలిపారు. ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారి ప్రత్తిపాటి నివేదిత, కరస్పాండెంట్ వలసాల బాలాజీ, డైరెక్టర్ సత్తిరెడ్డి హెచ్ఎం నరేంద్ర కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా ద్వితీయ స్థానం లో మేకల జ్ఞానేశ్వరి

**జిల్లా కే వన్నె తెచ్చిన మేకల జ్ఞానేశ్వరి 581 మార్కుతో, జిల్లా ద్వితీయ స్థానం మండల ప్రథమ స్థానం**





**తిరుమలాయపాలెం ఏప్రిల్ 29 (జనంసాక్షి )**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన మేకల జ్ఞానేశ్వరి తండ్రి సైదులు బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో గ్రామీణ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివి ప్రభుత్వ పాఠశాలల యందు జిల్లా ద్వితీయ స్థానంలో 581 మార్కు సాధించి జిల్లాకు మండలానికి, జల్లేపల్లి గ్రామానికి వన్నె తెచ్చి విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా స్కూలులో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో ఆమెకు శాలువా కప్పి స్వీట్లు తినిపించి, మేకల జ్ఞానేశ్వరి ని ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గ్రామంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపినారు. పిల్లలకు స్వీట్లు పంచినారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దార రాజేష్ మాట్లాడుతూ ఇలాగే ఉన్నతమైన విద్యను శ్రద్ధ భక్తులతో చదివి ఉన్నత స్థానంలో నిలిచి సివిల్ ధ్యేయంగా చదువుకొని మంచి పొజిషన్లో నిలవాలని ఆయన ఆశీర్వదించినారు. జల్లేపల్లి స్కూల్ నుండి భూక్య వెన్నెల/రవి జల్లేపల్లి స్కూల్ నుండి ద్వితీయ స్థానం పొందినందుకు ఆమెను కూడా ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయుడు పార్థసారథి, మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ కుమార్, గ్రామ యూత్ కాంగ్రెస్ లీడర్ తురక వేణు, పుల్లూరు మల్సూరు. మేకల సైదులు స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నృసింహ క్షేత్రాన.. భక్తి పారవశ్యం

○వైభవంగా ప్రారంభమైన స్తంభాద్రి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

○పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

○ఏకశిలా గరుడ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రముఖులు



**ఖమ్మం , ఏప్రిల్ 28, (జనంసాక్షి) :** ఖమ్మం నగర నడిబొడ్డున కొలువైన శ్రీ స్తంభాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఐదు రోజుల పాటు కనువిందు చేయనున్న ఈ వేడుకల్లో భాగంగా మొదటి రోజున ఆలయ పరిసరాలు భక్తుల గోవింద నామస్మరణతో మారుమోగాయి. ఉత్సవాల తొలి రోజే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

**శోభాయమానంగా పట్టువస్త్రాల సమర్పణ**

రాష్ట్ర ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక బృందం ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, స్వామివారికి మంత్రి పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మంత్రి తుమ్మలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

**ఆకట్టుకున్న ఏకశిలా గరుడ విగ్రహం**

బ్రహ్మోత్సవాల సందడిలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని పార్కులో నూతనంగా ప్రతిష్టించిన ఏకశిలా గరుడ విగ్రహాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆలయ అభివృద్ధిలో భాగంగా చేస్తున్న ఈ పనులు ఆధ్యాత్మిక శోభను మరింత పెంచుతున్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అట్టహాసంగా కార్యక్రమం**

ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార,, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ యర్రగడ్డ హనుమంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సాదు రమేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, కార్యనిర్వహణాధికారి కె. జగన్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రేపు స్వామివారికి వాహన సేవలు నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చక బృందం ఈ వేడుకలకు భక్తులందరూ తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

**కారేపల్లి, ఏప్రిల్29(జనంసాక్షి) :** కారేపల్లి మండలం అప్పాయిగూడెంకు చెందిన వట్టం సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అనుచరులు 100 కిలోల బియ్యంను బుధవారం వితరణ చేశారు. బియ్యాన్ని అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ చేతుల మీదిగా అందజేశారు. ఈకార్యక్రమంలో వట్టం రామారావు, కుంజా వెంకటేశ్వర్లు, పాల్తీయ శివాజీ, భూక్యా రాములు, కుమ్మరి రాములు, ధనలక్ష్మి, జోగయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బూర్గంపహాడ్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. కిన్నెరసాని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఉప్పుసాకకు చెందిన రెండు ట్రాక్టర్లు, బూర్గంపహాడ్ కు చెందిన ఒక ట్రాక్టర్ను ఎస్ ఐ మేడా ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ ఐ దేవ్సింగ్, పోలీసు బృందం ఆయా ప్రాంతాల్లో దాడిచేసి పట్టుకున్నారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లను తహశీల్దార్ కు అప్పగించారు.



## సింగరేణి మండల పదిలో నూరు శాతం

### మోనార్టీ గురుకుల విద్యార్థికి 564 మార్కులు

**కారేపల్లి, ఏప్రిల్29(జనంసాక్షి) :** సింగరేణి మండల విద్యార్థులు పది ఫలితాలలో నూరుశాతం ఫలితాలు సాధించారు. బుధవారం విడుదల చేసిన ఫలితాలలో 14 ప్రభుత్వ, 2 ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అందరు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో దుగ్గిరాల జయరాజు తెలిపారు. పది పరీక్షలకు 581 మంది విద్యార్థులు హాజరుకాగా అందరు ఉత్తర్ణత సాధించారు. తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యార్థిని ఎండీ.షబానా సుల్తానా 564 మార్కులు సాధించి మండల ఫస్ట్గా నిలవగా మోడల్ స్కూల్ విద్యార్థి మండల మీనాక్షి 561, మైనార్టీ గురుకుల విద్యార్థులు వాంకుడోత్ మోహిత 561 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచారు. తర్వాత స్థానాలలో మోడల్ స్కూల్కు చెందిన వలివేటి వీరవెంకట సృజన 560, పొనుగోటి బిందు ప్రియ 558, చింత సుస్మిత 558 నిలిచారు. కేజీబీవీ విద్యార్థిని పొన్నాడ హసిని 556 మార్కులు సాధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈవో జయరాజు అభినందించారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్'శ్రీనగర్ విద్యార్థుల విజయకేతనం

**ఖమ్మం, (జనంసాక్షి) :** స్థానిక శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ 2025-26 సంవత్స రానికి గాను యస్.యస్.సి. ఫలితాలలో విద్యార్థులు అత్యద్భుత పతిభను కనబరిచి 586 అత్యధిక మార్కులతో పాటు అత్యుత్తమ ఫలితాలను సాధించి సత్తా చాటారు. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ కాలనీ యందు యస్.యస్.సి. ఫలితాలలో విద్యార్థుల అత్యుత్తమైన ప్రతిభ కనబరిచారు. జి.సాయితేజ ఆశ్రిత్, 586/600, యస్‌కె.యాసీన, 578/600, యం.భావన రెడ్డి, 577/600, బి.సాయి షణ్ముఖ శ్రీనివాస్, 577/600, యం.సౌమ్యశ్రీ, 576/600, వై.సిరి ఆకాంక్ష, 574/600, డి.ప్రసన్న, 573/600, జి.రిషిత, 572/600లు సాధించారు. 550పైగా 20, 540పైగా 27, 520పైగా 38, 500పైగా 51మంది విద్యార్థులతో పాటు 100% ఉత్తీర్ణత మరియు మంచి మార్కులను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందిచారు.







## మహిళా రక్షణకు చట్టమే కవచం

**ఖమ్మం, (జనంసాక్షి) :** నగరంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి పాలన' కార్యక్రమంలో భాగంగా మహిళా భద్రత, హక్కులపై విస్తృతస్థాయి అవగాహన సదస్సులను భరోసా కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, వైరా రహదారిలోని భారతీయ స్టేట్ బ్యాంక్ మరియు ప్రభుత్వ సర్వజన వైద్యశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో భరోసా కేంద్రం సమన్వయకర్త, కౌన్సిలర్ రాజకుమారి పాల్గొని ప్రసంగించారు. పని ప్రదేశాల్లో మహిళా ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడటం, వారికి సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రతి సంస్థ ప్రాథమిక బాధ్యత అని ఆమె స్పష్టం చేశారు. పది మంది లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది ఉన్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మహిళలు తమకు ఎదురయ్యే వేధింపులను మౌనంగా భరించకుండా, చట్టం కల్పించిన రక్షణను ఉపయోగించుకోవాలని రాజకుమారి పిలుపునిచ్చారు. ఫిర్యాదు అందిన తొంభై రోజుల్లోగా విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా నిబంధనలు ఉన్నాయని, బాధితుల వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. లింగ వివక్ష లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, మహిళా సాధికారతకు అడ్డుగా నిలిచే ఏ శక్తినైనా చట్టపరంగా ఎదుర్కోవాలని సూచించారు. కార్యాలయాల్లో వేధింపుల నిరోధక విధానాలను స్పష్టంగా ప్రదర్శించాలని, దీనివల్ల వేధింపులకు పాల్పడే వారిలో భయం, మహిళల్లో ధైర్యం పెరుగుతుందని వివరించారు. ఆపదలో ఉన్న మహిళలకు భరోసా కేంద్రం ద్వారా న్యాయ సహాయం, వైద్య సదుపాయం, మనస్తత్వ నిపుణులతో కౌన్సెలింగ్ వంటి సేవలు నిరంతరం అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, బ్యాంక్ సిబ్బంది, వైద్య రంగంలోని మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రుగొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 10లో 90 శాతం ఉత్తీర్ణత

### మండల టాపర్ గా 543 సాధించిన ధనుశ్రీ



**చంద్రుగొండ,ఏప్రిల్ 29(జనంసాక్షి):** చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదిలో 90% ఉత్తీర్ణత సాధించినట్లు అపార్సాల ప్రధానోపాధ్యాయులు ఉప్పల రెడ్డి తెలియజేశారు. మొత్తం 99 విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు వాజిద్, మధు కైసరీ బేగం వీరన్న రామకృష్ణ సురేష్ బాబు సిఆర్పి సేవియా తో పాటు తల్లిదండ్రులు అభినందించారు.

# 10వ తరగతి ఫలితాల వేళ.. విద్యార్థులకు 'జనంసాక్షి' భరోసా

◆చదువు ఒక పరుగు పందెం కాదు.. ◆అది నిరంతర విజ్ఞాన ప్రయాణం..

◆మార్కులే జీవితం కాదు, మీ ప్రతిభే మీ ఆస్తి.. ◆పరీక్ష రాసిన ప్రతి ఒక్కరూ విజేతలే..!




**చండూరు, ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

తరగతి పరీక్షల ఫలితాలు వెలువడే సమయం ఆసన్నమవుతున్న వేళ, విద్యార్థులలో సహజంగానే ఉత్కంఠ, ఒకింత ఆందోళన నెలకొంటున్నాయి. ఈ కీలక సమయంలో విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారికి మానసిక ధైర్యాన్ని అందించే బాధ్యతను 'జనం సాక్షి' దినపత్రిక భుజానికెత్తుకుంది. రాబోయే ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే అంతిమ తీర్పులు కావని, ప్రతి విద్యార్థిలో అపారమైన శక్తి సామర్థ్యాలు ఉంటాయని పత్రిక స్పష్టం చేసింది. ఈ సందర్భంగా 'జనం సాక్షి' విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "పరీక్షా కేంద్రంలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి ఇప్పటికే ఒక విజేత. విజయం అంటే కేవలం మార్కుల పట్టికలోని అంకెలు మాత్రమే కాదు. మీరు ఏడాది పొడవునా చూపిన కృషి, పట్టుదల మరియు కష్టపడే తత్వం మీ నిజమైన విజయం. కాబట్టి ఫలితం ఎలా ఉన్నా సరే, తల దించుకోవాల్సిన అవసరం లేదు. గర్వంగా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి" అని పిలుపునిచ్చింది. విద్యార్థులందరికీ ఒక ముఖ్యమైన విషయాన్ని గుర్తు చేస్తూ... ఎవరూ బలహీన విద్యార్థులు కాదని, అందరూ నిరంతరం నేర్చుకునే క్రమంలో ఉన్నవారని పత్రిక పేర్కొంది. చదువు అనేది ఒక పరుగు పందెం కాదని, అది నిరంతర విజ్ఞాన ప్రయాణం అని తెలిపింది. ఒక పరీక్షా ఫలితం మీ జీవిత కథను ముగించలేదని, ఇది ఒక గొప్ప విజయానికి ఆరంభం మాత్రమేనని భరోసానిచ్చింది.

**తల్లిదండ్రులకు కీలక సూచన:**

ఈ కీలక సమయంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత పవిత్రమైనదని 'జనం సాక్షి' అభిప్రాయపడింది. పిల్లలపై మార్కుల ఒత్తిడి తీసుకురావద్దని, వారి మనోభావాలకు అండగా నిలవాలని కోరింది. పిల్లల భయాలను తొలగించి, వారిలో ఆశను నింపండి. వారిని ప్రేమతో దగ్గరకు తీసుకుని, "నువ్వు మాకు గర్వకారణం" అని ధైర్యం చెప్పి, మానసిక బలాన్ని అందించండి. ఒక పరీక్షా ఫలితం మీ జీవిత పుస్తకంలో కేవలం ఒక పేజీ మాత్రమే. ఆ ఒక్క పేజీతో మీ పూర్తి కథను నిర్ణయించలేరు. మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి.. విజయం మీ వెంటే ఉంటుంది" అని సందేశాన్ని ఇస్తూ, పదవ తరగతి విద్యార్థులందరికీ 'జనం సాక్షి' దినపత్రిక తన ముందస్తు అభినందనలను తెలియజేసింది.



## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 93% 10 లో ఉత్తీర్ణత

### మ్యాథ్స్‌లో పదిమంది విద్యార్థులకు 90 కి పైగా

**చంద్రుగొండ,ఏప్రిల్ 29( జనంసాక్షి ):**

చంద్రుగొండ మండల పరిధిలోని అయిన పాలెం సెయింట్ జోసెఫ్ పాఠశాలలో 10లో 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లత విద్యార్థులను అభినందించి మిఠాయిలు పంపిణీ చేశారు. మొత్తం విద్యార్థులు 26 మంది పరీక్షలకు హాజరుకాగా 24 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. మ్యాస్ లో పదిమంది విద్యార్థులు 90 పైగా మార్కులు సాధించారు. అభిలాష్ 535 మార్కులు సాధించి మండల లో ద్వితీయ స్థానం సాధించారు. ధరన్ సాయి 527 మార్కులు సాధించగా హర్షత్ 520 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు.

## రేగుల కుంట బొడ్రాయి మహోత్సవానికి మంత్రి పొంగులేటి కి ఆహ్వానం



**ములకలపల్లి ఏప్రిల్ 30 జనంసాక్షి :**

జగన్నాధపురం పంచాయతీ పరిధిలో లోని రేగులకుంట గ్రామం లో మే 9,10,11 తేదీలలో నిర్వహించే బొడ్రాయి నాభిశిలా మహోత్సవానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఖమ్మం లోని అయన స్వగృహం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి ఆధ్వర్యంలో జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల యువజన నాయకుడిగా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి సుమిత్ మంత్రి పొంగులేటి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. సుమిత్ ను మంత్రి అభినందించడం జరిగింది. ఈర్ల రామ్మోహన్ రావు, వేముల మురళి, దేవల్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## మెరుగైన వేతన ఒప్పందం కోసం హోరెత్తిన కార్మిక నిరసన ర్యాలీ

**బూర్గంపహాడ్ ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ కర్మాగారంలో 14వ వేతన ఒప్పంద ప్రక్రియ మెరుగైన వేతన ఒప్పందంగా చేయాలని ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఐటీసీ ఏటీఎం చౌరస్తా నుంచి ఏడీఎం బ్లాక్ వరకు మెరుగైన వేతన ఒప్పందం సాధన లక్ష్యంగా నినాదాలు చేస్తూ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. వేతన ఒప్పంద డిమాండ్లు నెరవేర్చేంతవరకు పోరాటం ఆగదని, కొత్త జీతంతో ఏప్రిల్ నెల వేతనం చెల్లించాల్సి ఉండగా ఇప్పటివరకు ఎలాంటి సమాచారం చెప్పకుండా యాజమాన్యం, ఆరూ కార్మికులను అయోమయానికి గురిచేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని యాజమాన్య అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు పాల్గొన్నారు.

## 99% ఉత్తీర్ణత సాధించిన ఎర్రుపాలెం గురుకుల పాఠశాల విద్యార్థులు





**మధిర, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**

ఎర్రుపాలెం మండలంలో బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల లో ఎర్రుపాలెం గురుకుల పాఠశాల విద్యార్థులు 99% ఉత్తీర్ణత సాధించినట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డి.సి.ఓ, చావా.జ్యోతి, తెలిపారు. గురుకుల పాఠశాల నుండి మొత్తం 79 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయిగా 78 మంది విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారని ఆమె తెలిపారు. వైష్ణవి విద్యార్థిని 600 మార్కులకు 568 మార్కులు విజయలక్ష్మి విద్యార్థిని 600 మార్కులు గాను 560 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డిసిఓ.చావా.జ్యోతి మాట్లాడుతూ కష్టపడి శ్రద్ధతో చదివి పాఠశాల పేరును ఉపాధ్యాయుల పేరును నిలబెట్టారన్నారు. అలాగే పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చి పెట్టిన విద్యార్థినిలను అభినందించారు. క్రమశిక్షణ నాణ్యమైన విద్య అందించే గురుకుల పాఠశాల లో విద్యార్థులు చేరి నాణ్యమైన విద్యనుపొందాలన్నారు. మనుముందు మంచి మార్కులతో ఉన్నత చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 500 పైన మార్కులు విద్యార్థిని విద్యార్థులను ఎంపీడీవో, సురేందర్ నాయక్, ఎంఈఓ, మురళీమోహన్ రావు, అభినందించారు.

## పది ఫలితాల్లో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**చింతకాని , ఏప్రిల్ 29 (జనంసాక్షి):**

పది పరీక్షా ఫలితాల్లో నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన జక్కుల భాను ప్రసాద్ 550 మార్కులు, మంద విష్ణు 547 మార్కులు, సీహెచ్ జోష్ణ 539, అనగాని నక్షత్ర 527, కె. మదన్ కుమార్ 522, జొన్నలగడ్డ సుకేష్ 511 మార్కులు, బండి లక్ష్మీప్రసన్న 511 మార్కులు సాధించారు. పాఠశాలలో చదువుతున్న 29 మంది విద్యార్థులు నూరు శాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# టియుసిఐ ఆధ్వర్యంలో మే డే పోస్టర్ల ఆవిష్కరణ




**పెనుబల్లి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

పెనుబల్లి మండలం వి ఎం బంజర్ లో బుధవారం టియుసిఐ ఆధ్వర్యంలో 140 వ మే డే పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) ఖమ్మం జిల్లా నాయకులు కే పుల్లారావు మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని అన్నారు . విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని అన్నారు,పని గంటలు పెంపు, సమ్మె హక్కును కాలరాస్తూ, అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గంతో పనిచేస్తూ భారతదేశ కార్మిక వర్గాన్ని మరింత శ్రమ దోపిడీ చేయడానికి లేబర్ కోడ్స్ ద్వారా మార్పులు చేపట్టిందని అన్నారు . కార్మికులపై మరింత పని భారాన్ని పెంచుతూ ప్రశ్నించే హక్కు ను, హక్కులకై నినాదించే నిరసనలను తెలిపే హక్కు ను కాలరాస్తున్నదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ నిలుపుదల చేయాలని, శ్రమ దోపిడీకి వ్యతి రేకంగా ఉద్యమించాలని, ఎనిమిది గంటల పని దినం కొనసాగించాలని కార్మిక జెండా, ఎర్రజెండా ఔ నత్యాన్ని, చాటాలని 140 మే డే ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, సరోజిని , నందిని ,పాపారావు, మారేష్ రావు, కళ్యాణ్, నాగమణి, లలిత తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో ప్రెసిడెన్సీ స్కూల్స్ ప్రభంజనం

## 100 శాతం ఉత్తీర్ణత.. జిల్లాలో ద్వితీయ ర్యాంక్ సాధించిన శ్రావ్య




**భువనగిరి, ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ప్రెసిడెన్సీ స్కూల్స్ విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తమ సత్తా చాటారు. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, జిల్లాలో ద్వితీయ ర్యాంక్‌ను సొంతం చేసుకుని విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందారని సంస్థ చైర్‌పర్సన్ తీగల జయలక్ష్మి తెలిపారు. ఈ ఏడాది ఫలితాల్లో పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రావ్య 600 మార్కులకు 581 మార్కులు సాధించి జిల్లాలో ద్వితీయ స్థానం దక్కించుకుంది. ఆమెను యాజమాన్యం శాలువాతో సత్కరించి అభినందించింది. అలాగే ఇతర విద్యార్థులు కూడా అత్యుత్తమ మార్కులు సాధించారు. పి. సాత్విక్ 571, ఆశ్రీత 564, సి.హెచ్. సాత్విక 563, ధనలక్ష్మి 557, నాగచరణ్ 552, టి. శ్రీనిధి 552 మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తెచ్చారు. 550కు పైగా మార్కులు సాధించిన వారు 8 మంది కాగా, 500కు పైగా మార్కులు సాధించిన వారు 35 మంది ఉన్నారు. ఈ సందర్భంగా తీగల జయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా అత్యుత్తమ ఫలితాలతో జిల్లాలో ముందంజలో నిలవడం ఆనందంగా ఉందన్నారు. ఆధునిక బోధన పద్ధతులు, నిరంతర పరీక్షలు, విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ, క్రమశిక్షణతో కూడిన విద్యా వాతావరణమే ఈ విజయానికి మూలమని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల విశ్వాసం, విద్యార్థుల కృషి కలిసి ఈ ఘన విజయానికి కారణమయ్యాయని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట(జనంసాక్షి):**
పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సూర్యాపేట నారాయణ హైస్కూల్ విద్యార్థి సాయిశ్రీనిత్ రెడ్డి 592 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించినట్లు సూర్యాపేట నారాయణ స్కూల్ ఏజీఎం రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాయి శ్రీనితురెడ్డి సాధించిన ఈ విజయం తమకు గర్వకారణంగా ఉందన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమైందన్నారు. భవిష్యత్తులో కూడా తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ పుష్పలత, శ్వేత, అకడమిక్ డీన్ నాగరాజు, వెంకన్న, ఇంచార్జ్ రవీందర్, శ్రీధర్, సైదులు, ప్రభాకర్,రవీందర్, గోపి, నాగయ్య, వెంకన్న, ప్రవీణ, నవీత, బాలుమియా, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం

## ఎస్ఐ రవీందర్

**నేరేడుచర్ల( జనంసాక్షి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం సందర్భంగా నేరేడుచర్ల పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రజా రవాణా వాహనాలను బస్సులు ఆటోలు ఇతర వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలను ఎవరైనా తరలిస్తున్నారు నిఘ ఉంచారు. అనంతరం స్థానిక ప్రజలకు ఎస్ఐ రవీందర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారి పీడిస్తున్నదని దీని బారి నుండి మన పిల్లలను యువతను మన సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని ఎస్సై రవీందర్ తెలిపారు. డ్రగ్స్ మత్తుకు బానిసలై యువత ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారని తెలిపారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా జరగకుండా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిందని దీనికి సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలన భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.

## పోచంపల్లి మండలంలో ఎస్ఎస్సి ఫలితాల్లో

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

### మండలంలో ప్రథమ స్థానం సాధించిన ఎంజేపీటీసీ విద్యార్థి సాయి మనోజ్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 29 (జనం సాక్షి)**
మండల టాపర్‌గా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (ఎంజేపీటీసీ) దేశ్‌ముఖికి చెందిన ఎం.సాయి మనోజ్ రెడ్డి 587 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 2026 ఎస్ఎస్సి ఫలితాల్లో పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అగ్రస్థానాల్లో నిలిచారు. వివిధ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి. జడ్‌పీహెచ్ఎస్ పోచంపల్లి సంవలిత 535 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ గర్ల్స్ పి.అఖిల 534 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ ఇంద్రియాల ఆర్.పల్లవి 485 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ జూలూరు జి. వర్షా 546 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ పెద్దగూడెం ఏ. అంజలి 524 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ పిల్లాయిపల్లి సాదియా 552 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ వంకమామిడి కే. మనిషా 536 మార్కులు, జడ్‌పీహెచ్ఎస్ జిబ్లాక్‌పల్లి కే. ప్రశాంత్ 510 మార్కులు, కేజీబీవీ పోచంపల్లి కావ్య 518 మార్కులు, టీఎస్ మోడల్ స్కూల్‌కు చెందిన డి.భావన 564 మార్కులు, గౌతమి స్కూల్‌కు చెందిన ఎస్. జస్వంత్ 580 మార్కులు, కృష్ణవేణి స్కూల్‌కు చెందిన ఎస్. ప్రవళిక 558 మార్కులు, సరస్వతీ స్కూల్‌కు చెందిన ఎం. భవాని 559 మార్కులు, ఉషోదయ స్కూల్‌కు చెందిన ఆర్. ఉదయ్ కుమార్ 518 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. విద్యార్థుల ఈ విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాల టాపర్లకు ఆగస్టు 15న ప్రోత్సాహకం

## బిఆర్ఎస్ నాయకులు చిన్నపాక శ్రీనివాస్



**రామన్నపేట, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
మండలంలోని ఇంద్రపాలనగరం ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిన్నపాక శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాలలో టాప్ ర్యాంకర్ కు10వేల రూపాయలు, సెకండ్ ర్యాంకర్ కు 6వేల రూపాయలు ప్రోత్సాహకంగా ఆగస్టు 15న జడ్పీహెచ్ఎస్ ఇంద్రపాలనగరం పాఠశాల ఆవరణలో అందించనున్నానని తెలిపారు. అలాగే మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన టాప్ ర్యాంకర్లకు నగదు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు.

# మేడే జయప్రదం చేయాలి

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం



**రాజపేట ఏప్రిల్29( జనం సాక్షి):**
కార్మికుల హక్కుల కోసం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే మేడే (మే 1) రోజును ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం కోరారు. బుధవారం రాజపేట లో మాట్లాడారు. సమాన వేతనం, భద్రమైన పని వాతావరణం, పని గంటల నియంత్రణ వంటి హక్కులు సులభంగా రాలేదని,కార్మికుల పోరాటాల ఫలితంగా వచ్చాయన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాలు, యువత, సామాజిక సంస్థలు కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,కార్మికుల సమస్యలు, కనీస వేతనం, సామాజిక భద్రత, ఆరోగ్య సౌకర్యాలపై చర్చలు జరగాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించి కార్మిక ఐక్యతను చాటాలన్నారు. ప్రభుత్వం కూడా కార్మికులకు అనుకూల విధానాలు తీసుకురావాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు, వలస కార్మికులు, అసంఘటిత రంగం కార్మికుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,కార్మికుల ఐక్యతే బలం అనే నినాదంతో ఈ మేడేను జయప్రదం చేసి, సమాన హక్కుల సమాజ నిర్మాణానికి ముందడుగు వేయాలన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో దొండపాడు హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**చింతలపాలెం(జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో దొండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. పరీక్షకు హాజరైన విద్యా ర్థుల సంఖ్య 20,ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య 20,పాస్ పర్సంటేజ్ 100 శాతం 500 మార్కులకు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య 05ధనావత్ భవాని 561,కొత్తపల్లి లక్ష్మి ప్రసన్న 536,ధరావత్ నిహారిక 524, పోటు శిరీష 517,బాణావత్ జ్యోతిక 515 మార్కులు సాధించడం జరిగినది. చింతలపాలెం మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విభాగంలో దొండపాడు పాఠశాల ప్రథమ స్థానంలో నిలవడం జరిగినది అదేవిధంగా ప్రైవేటు పాఠశాలతో పోటీపడుతూ చింతలపాలెం లో ఉన్న మొత్తం హైస్కూల్లో ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలలో అన్ని కలుపుకొని తొమ్మిది పాఠశాలలు ఉన్నాయి. వాటితో పోటీపడుతూ మూడవ స్థానంలో నిలవడం జరిగినది. సాధారణ మైన విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ ,వెన్ను వెంట ఉంటూ అసాధారణమైన ఫలితాలను సాధించడం జరిగింది. దీనికి సహకరించిన గ్రామ ప్రజలకు మరియు విద్యార్థులు తల్లిదండ్రులకు మరియు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాము, ఇదేవిధంగా మీ యొక్క సహకారం ఉంటే ఇంకా మేము ఉత్సాహంతో పనిచేసి భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించడా నికి కృషిచేస్తామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం తెలిపారు.

# పది ఫలితాల్లో జయ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

## 596 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించిన డి.రిత్విక

**సూర్యాపేట(జనంసాక్షి):**
బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు.ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసరి రిత్విక 596 మార్కులతో స్టేట్ 2వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు.11 మంది విద్యార్థులు 590కి పైగా , 61 మంది 580కి పైగా, 143 మంది విద్యార్థులు 570కి పైగా, 238 మంది 560కి పైగా, 330 మంది 550కి పైగా, 586 మంది 500కి పైగా మార్కులు సాధించారని తెలిపారు.




హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు విద్యార్థులు 500 ఆ పైన మార్కులు సాధించడం ఆనందంగా ఉందన్నారు.బోడ ప్రసన్న 595, కట్ట దేవిప్రియ 594, పోతుగంటి శ్రీశ్వాస 594, బుడిగ శాన్విక 593, తిప్పన శ్రీజ రెడ్డి 593, కైరోజు హేమంత్ సాయి 592, భురెడ్డి హర్షిత 591, కక్కిరేణి ప్రజ్వల 591, నిమ్మల వైశాలి 591 తోవిటి సహస్ర 591 మార్కులను సాధించినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను, ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల డైరెక్టర్లు డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

## పదో తరగతిలో చినకాపర్తి జడ్పీహెచ్ఎస్ ప్రభంజనం

### మండల ఫస్ట్ ర్యాంక్‌తో మెరిసిన శ్రీవిద్య - గురువుల కృషికి నిదర్శనం

**నల్లగొండ , ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
"ప్రభుత్వ పాఠశాలల్లో చదువు ఉండదు" అనే అపోహలను పటాపంచలు చేస్తూ చినకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత విజయం సాధించారు. నేడు విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఈ పాఠశాల విద్యార్థిని హెచ్. శ్రీవిద్య 600కి 577 మార్కులతో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.పాఠశాలలో రెండవ ర్యాంకు మెట్టు వైష్ణవి 500,మూడవ ర్యాంకు కొండ అలేఖ్య -500,నాల్గవ ర్యాంకు దీపక్ రెడ్డి - 500 మార్కులు తో నిలిచి ప్రభుత్వ బడుల కీర్తిని రెపరెపలాడించారు.ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాణించడం వెనుక ఉపాధ్యాయుల అంకితభావం స్పష్టంగా కనిపిస్తోంది. గణితంలో ముగ్గురు విద్యార్థులు 100కి 100 మార్కులు, తెలుగులో ఒక విద్యార్థి 100/100 సాధించడం ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యానికి నిదర్శనం. మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ మాట్లాడుతూ, "చిట్యాల మండలంలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల చినకాపర్తి ఇక్కడి ఉపాధ్యాయ బృందం చెల్లం బాలకృష్ణ, సిహెచ్ భూపాల్ రెడ్డి, నయుముద్దీ, అసఫ్ అలీ, సాయిబాబా, చంద్రశేఖర్, రేవతి మాధవి ది సమిష్టి కృషి అందరికీ ఆదర్శం అని ప్రభుత్వ బడుల్లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందుతోందన డానికి ఇదే నిదర్శనం" అని కొనియాడారు.గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ మాట్లాడుతూ "మా ఊరి ప్రభుత్వ బడి పిల్లలు ఇంత గొప్పగా రాణించడం మాకెంతో గర్వకారణం అన్నారు.చినకాపర్తి జిఖఉూ విజయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు, ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకం.








## జె.పి గూడెంలో ఏఐటియుసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**చిలుకూరు, ఏప్రిల్ 29(జనంసాక్షి):**
మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో మంగళవారం సాయంత్రం సిపిఐ నాయకులు ఉద్దండు నారాయణ ఇంటి ఆవరణలో అన్ని కార్మిక సంఘాల సభ్యులు సమావేశమై గ్రామ ఏఐటీయూసీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా భయ్యా హుస్సేన్, ఉపాధ్యక్షులుగా తాటికొండ భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా షేక్ సుభాన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీగా రెడపంగు వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా పారేపల్లి సత్యనారాయణ, కాంపాటి అనిల్ నంద్యాల వీరారెడ్డి, కోశాధికారిగా రణబోతు నరేందర్ రెడ్డి,గౌరవ సలహాదారులుగా అనంతు సత్యనారాయణ,షేక్ హుస్సేన్ లు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బయ్యా హుస్సేన్ మాట్లాడుతూ కార్మిక హక్కుల రక్షణ, పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీలు పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి అమలు చేసేందుకు బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు.అనంతరం భారత కమ్యూనిస్టు పార్టీ జెర్రిపోతులగూడెం గ్రామ శాఖ పక్షాన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో దుగ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**పి.ఏ.పల్లి,ఏప్రిల్ 29 (జనంసాక్షి)**
నేడు ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో తెలంగాణ మోడల్ స్కూల్ దుగ్యాల విద్యార్థుల విజయ దుందుభి మోగించారు.భూతరాజు ఇందులేఖ600 వందల మార్కులకు గాను 554 మార్కులతో మండల టాపర్ గా నిలవగా మునావత్ బాలాజీ 537 మార్కులు,రమావత్ సాయి 534 మార్కులు సాధించారు.వీరు జిల్లా స్థాయిలలో మంచి ఫలితాన్ని సాధించారు.అదే విధంగా 500 మార్కులకు పైన 23 మంది విద్యార్థులు సాధించడం చాలా సంతోషకరంగా ఉందని పాఠశాల ప్రిన్సిపల్ నకిరేకంటి శ్రీనయ్య తెలిపారు.86 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 86 మంది విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణత సాధించారు.ఇట్టి విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనయ్య సన్మానించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నకిరేకంటి శ్రీనయ్య మరియు జి విజయభాస్కర్ మరియు ఎల్.సునీత మరియు సి.సునీత మరియు పిడి టి.మల్లేష్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






## పదో తరగతి ఫలితాల్లో గుర్రంపోడు విద్యార్థి ప్రభంజనం

### 583 మార్కులతో జిల్లా స్థాయిలో అఖిల్ అద్భుత ప్రదర్శన

**గుర్రంపోడు, ఏప్రిల్ 29:(జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన పదో తరగతి (ఎస్ ఎస్ సి ) ఫలితాల్లో నల్లగొండ జిల్లా, గుర్రంపోడు మండలానికి చెందిన విద్యార్థి యడవల్లి అఖిల్ కళ్లు చెదిరే ఫలితాన్ని సాధించి అందరి దృష్టిని ఆకర్షించారు. నల్లగొండలోని నారాయణ పాఠశాలలో చదువుతున్న అఖిల్, మొత్తం 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి, జిల్లాలోనే అత్యుత్తమ స్కోరర్లలో ఒకరిగా నిలిచారు.అంచెలంచెలుగా ఎదిగి.. జిల్లా స్థాయిలో గుర్రంపోడు కీర్తి:జిల్లా వ్యాప్తంగా కఠినమైన పోటీ ఉన్నప్పటికీ, గ్రామీణ నేపథ్యం నుండి వెళ్ళిన అఖిల్ ఇంతటి భారీ స్కోరు సాధించడం పట్ల గుర్రంపోడు మండల వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అఖిల్ సాధించిన ఈ విజయంతో గుర్రంపోడు పేరు జిల్లా స్థాయిలో మారుమోగిపోతోందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అభినందనల జల్లు:అఖిల్ సాధించిన విజయానికి గాను పలువురు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామ పెద్దలు ఆయనను ఘనంగా సత్కరించారు. అఖిల్‌కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. తమ కుమారుడు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి, ఉన్నతమైన పదవులను అలంకరించి సమాజ సేవలో భాగస్వామి కావాలని తండ్రి రమేష్ ఆకాంక్షించారు. అఖిల్ విజయం తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు.

## గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విస్మరించింది

### కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్

**రామన్నపేట, ఏప్రిల్ 29 (జనంసాక్షి):**
గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను విస్మరిస్తే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వారి సంక్షేమానికి చర్యలు తీసుకుంటుందని కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు పది శాతం పీఆర్సీ,ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం,ఆర్టీసీ సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్,మిగిలిన అంశాల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించినందుకు గాను రామన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చిరకాల కోరికయిన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందని ఈ సందర్భంగా గుర్తుచేసారు. ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిన ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రజల తరపున, ఆర్టీసీ కార్మికుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, మాజీ మండల అధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు కల్లూరి శివ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మేకల జలేందర్, జవ్వాజి శ్రీకాంత్, కందుల సాయి రాం, సింగరాజు సుమంత్, కేశవదాసు ఉదయ్, మొహమ్మద్ అజార్, కొండా సాయినాథ్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## పది ఫలితాలలో సత్తా చాటిన గురుకుల పాఠశాల విద్యార్థులు

- మండల ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలచిన విద్యార్థులు
- మండలంలో 98.61 శాతం ఉత్తీర్ణత

మునగాల, ఏప్రిల్29 (జనంసాక్షి):
మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు విద్యలో తమ ప్రతిభను చాటుతూ మరోసారి విజయపథంలో ముందంజ వేశారు. తాజాగా బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మండల ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారు. మండలంలో మొత్తం 10 హైస్కూల్ లు, 1 కేజీబీవీ, 1 మోడల్ స్కూల్, 1 గురుకుల పాఠశాల, 3 ప్రైవేటు పాఠశాలలు ఉండగా మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో పి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండల టాపర్ గా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థి కామళ్ళ జస్వంత్ 563 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. అదే పాఠశాల చెందిన విద్యార్థి పి. లోకేష్ 556 మార్కులు సాదించి మండల ద్వితీయ స్థానంలో నిలిచాడు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మొత్తం 360 మంది విద్యార్థులకుగాను 355 మంది ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొత్తం 98.61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎంఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో కష్టపడి చదవడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, వారి కృషిని ప్రశంసించారు. గురుకుల పాఠశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నాయని మరోసారి ఈ ఫలితాలు నిరూపించాయి.